T/AP/2024/0929/688/1180




# INB TIMES

తెలుగు దినపత్రిక
Telugu Daily News Paper






ప్రచురణ: , తెలంగాణ సంపుటి : 03 సంచిక : 240 ఎడిటర్ : జి.రాజేష్ శుక్రవారం 10 అక్టోబర్ 2025 పేజీలు : 6 వెల రూ. 4.00





## స్థానిక సంస్థల ఎన్నికల పక్రియపై

# అన్ని పరిస్థితులను ఎదుర్కొంటూ వెళుతున్నాం

- స్థానిక సంస్థల ఎన్నికల పక్రియ
- అన్ని పరిస్థితులను ఎదుర్కొంటూ వెళుతున్నాం
- నామినేషన్లకు పూర్తి సమయం కేటాయించాలి
- న్యాయపరమైన అంశాల నివృత్తికి గాంధీభవన్‌లో కమిటీ
- పిసిసి చీఫ్ తదితరులతో సిఎం రేవంత్

హైదరాబాద్,ఐఎన్‌బి టైమ్స్ :స్థానిక సంస్థల ఎన్నికల పక్రియపై అన్ని పరిస్థితులను ఎదుర్కొని ముందుకు వెళ్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. పార్టీ నేతలతో నిర్వహించిన భేటీలో ఆయన మాట్లాడారు. ఇన్‌ఛార్జి మంత్రులు.. ముఖ్య నేతలతో చర్చించి అభ్యర్థులను ఖరారు చేయాలి. నామినేషన్ల పక్రియకు పూర్తిస్థాయిలో సమయం కేటాయించాలి. నామినేషన్ల దరఖాస్తు నమూనా పత్రం క్షేత్రస్థాయికి పంపాలి. రిజర్వేషన్ల దామాషా ప్రకారం అభ్యర్థులను ఖరారు చేయాలి. వారికి బీ ఫారం ఇవ్వాలి.. నో డ్యూ పత్రాలు ఇప్పించాలి. న్యాయపరమైన అంశాల నివృత్తికి గాంధీ భవన్‌లో సమన్వయ కమిటీ ఉండాలి. టోల్‌ఫ్రీ నంబర్ ఏర్పాటు చేయాలి. ఎన్నికల పక్రియపై అవగాహన ఉన్నవారు కమిటీలో ఉండేలా చూడాలి. ఎంపీపీలు, జడ్పీ ఛైర్మన్ పదవుల ఎంపికను పీసీసీ నిర్ణయిస్తుంది.



మిగతా 2లో

# స్థానిక ఎన్నికల ప్రక్రియకు బ్రేక్

- బిసి రిజర్వేషన్ల జీవో 9పై హైకోర్టు స్టే నోటిఫికేషన్ పైనా స్టే విధిస్తూ ఆదేశాలు
- కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశం
- రెండురోజుల పాటు హైకోర్టులో సమగ్ర వాదనలు
- నోటిఫికేషన్ ఇచ్చాక కోర్టులు జోక్యం చేసుకోరాదన్న ఎజి




హైదరాబాద్,ఐఎన్‌బి టైమ్స్ : తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికలకు తాత్కాలిక బ్రేక్ పడింది.స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల అమలు జీఓ 9పై హైకోర్టు స్టే విధించింది. అలాగే స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ పైనా స్టే విధించి షాక్ ఇచ్చింది.

మిగతా 2లో



## బిహార్ ఎన్నికల్లో ఏఐ వీడియోలపై ఆంక్షలు

కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ

న్యూఢిల్లీ,ఐఎన్‌బి టైమ్స్ : బిహార్ ఎన్నికల్లో ఏఐ వీడియోల వినియోగంపైన ఎలక్షన్ కమిషన్ తాజాగా ఆంక్షలు విధించింది. అభ్యర్థులు తమ ప్రత్యర్థులకు వ్యతిరేకంగా ఏఐ వీడియోలతో

# నేడు ఎపి కేబినేట్ భేటీ

పలు కీలక నిర్ణయాలు తీసుకనే అవకాశం



అమరావతి,ఐఎన్‌బి టైమ్స్ : ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం సమావేశం శుక్రవారం ఉదయం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరుగనున్నది.

- మిగతా 2లో పేజీలో

## 42శాతం రిజర్వేషన్ల కోసం

# గట్టిగా యత్నించాం

- హైకోర్టు తీర్పు పరిశీలించాక తదుపరి కార్యాచరణ
- బిఆర్ఎస్, బిజెపిలవి రాజకీయ విమర్శలు
- మండిపడ్డ డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క



హైదరాబాద్,ఐఎన్‌బి టైమ్స్ : బీసీ రిజర్వేషన్ల అంశంపై రాష్ట్ర రాజకీయాలు వేడెక్కుతున్న వేళ, హైకోర్టు స్టేపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హైకోర్టు తీర్పుపై స్పందించారు. హైకోర్టు ఇచ్చిన తీర్పు కాపీ అందిన తర్వాత పూర్తి అవగాహన చేసుకుని తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకుంటామని ఆయన తెలిపారు. హైకోర్టు 2025 సెప్టెంబర్ 30లోపు ఎన్నికలు జరపాలని స్పష్టంగా చెప్పింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు మేము గట్టి ప్రయత్నం చేశాం. కానీ, 2018లో బీఆర్ఎస్ ప్రభుత్వం రిజర్వేషన్ పరిమితిని 50 శాతం కట్‌ఆఫ్ చేసి చట్టం చేసింది. ఆ సమయంలో వారు ఓబీసీ రిజర్వేషన్‌పై ఎలాంటి కసరత్తు చేయలేదని భట్టి విక్రమార్క అన్నారు. ఇప్పుడు బీజేపీ, బీఆర్ఎస్ రెండు

- మిగతా 2లో పేజీలో

# బీసీలను మరోసారి మోసం చేసిన కాంగ్రెస్

- జివో ఇస్తే నిలవదని తెలిసీ స్థానిక ఎన్నికల స్టంట్
- 42శాతం రిజర్వేషన్లకు ఎలా చట్టబద్ధత వస్తుందో తెలియదా
- ఇచ్చిన హామీ మేరకు రిజర్వేషన్లతోనే ఎన్నికలకు వెళ్లాలి
- మాజీమంత్రి గంగుల కమలకార్ డిమాండ్




వివరాలు 2లో

# సర్కార్ నడవట్లేదు.. సర్కస్ నడుపుతున్నారు

- బస్‌ఛార్జీల పెంపుతో కుటుంబాలపై భారం
- మహిళలకు ఉచితబస్సు..మగాళ్లపై ఛార్జీల భారం
- బస్ భవన్ వద్ద బిఆర్ఎస్ నేతల ఆందోళన
- ఎండి నాగిరెడ్డిని కలిసి వినతిపత్రం ఇచ్చిన కెటిఆర్



2లో




# రూ.323 కోట్లతో ఉప్పాడ సీ ప్రొటెక్షన్ వాల్

- ఉప్పాడ సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మిస్తాం
- సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మాణంపై 14న సమావేశం
- వ్యర్థాలు కలిసే చోటు పరిశీలించి నిర్ణయం తీసుకుందాం
- సమస్యలు పరిష్కరించకుండా దాటవేసే మనిషిని కాదు
- అలాంటి పరిస్థితి వస్తే రాజకీయాలు మానేసి వెళతా
- ఉప్పాడ మత్స్యకారులకు పవన్ కళ్యాణ్ హామీ

కాకినాడ, ఐఎన్‌బి టైమ్స్ ::ఉప్పాడ సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మిస్తానని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ మాట ఇచ్చారు. ఇప్పటికే ఉప్పాడ- కొణపాక మధ్య తీర రక్షణ పనులు ప్రారంభించినట్లు చెప్పారు. రూ.323 కోట్లతో ఉప్పాడ సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మించేందుకు కేంద్రం సానుకూలంగా ఉందని తెలిపారు. ఉప్పాడలో నిర్వహించిన మత్స్యకారుల బహిరంగ సభలో పాల్గొని ఆయన మాట్లాడారు.

- మిగతా 2లో పేజీలో

INB TIMES
తెలుగు దినపత్రిక Telugu Daily News Paper
శుక్రవారం 10-10-2025

# నేడు ఎపి కేబినేట్ భేటీ

(మొదటి పేజి (తరువాయి)

ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించనున్నారు. దేశ చరిత్రలోనే ఏపీలో అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడికి కేబినెట్ ఆమోదం తెలుపనుంది. రూ.87,520 కోట్లతో విశాఖలో రైడెన్ ఇన్ఫోటెక్ డేటా సెంటర్ ఏర్పాటుకు మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది. ఈ కేబినెట్ సమావేశంలో రూ.1,14,824 కోట్ల పెట్టుబడులకు ఆమోద ముద్ర పడనుంది. 26 ప్రాజెక్టుల ద్వారా 67,218 మందికి ఉద్యోగ అవకాశాలు వచ్చే అవకాశం ఉంది. అలాగే అమరావతిలో రూ.212 కోట్లతో నిర్మించనున్న గవర్నర్ నివాసం రాజ్‌భవన్ నిర్మాణానికి మంత్రివర్గం ఆమోదం తెలుపనుంది. కృష్ణా నదీ ఒడ్డున అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్ నిర్మాణంలో భాగంగా రాజ్ భవన్ నిర్మాణం జరుగనుంది. మంగళగిరి, తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో భూగర్భ డ్రైనేజీ నిర్మాణానికి 25 శాతం నిధులను సీఆర్డీఏ ఇచ్చేందుకు ఆమోదించనుంది కేబినెట్. రాజధాని ప్రాంతంలో నాలుగు కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణానికి.. రాజధాని నగర జోనింగ్ నిబంధనల్లో గ్రీన్ సర్టి÷డ్ భవనాలు ఉండేలా అవసరమైన మార్పులు చేర్పులకు కేబినెట్ ఓకే చెప్పనుంది. అమరావతి క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ నిర్మాణానికి ఎగ్జిక్యూటీవ్ ఏజెన్సీగా సీఆర్డీఏ వ్యవహరించేలా ఏపీ కేబినెట్ సమావేశంలో ఆమోదం తెలిపే అవకాశం ఉంది. అంతేకాకుండా.. హ్యాపీ నెస్ట్, ఏపీ ఎన్నార్టీ ప్రాజెక్టులకు చెందిన బిల్డింగ్ పర్మిషన్ ఫీజును మాఫీ చేసేందుకు కేబినెట్ ఆమోదించే ఛాన్స్ ఉంది. కొండవీడు వాగు సమీపంలో నీటి ప్రవాహాల కోసం 8400 క్యూసెక్కుల సామర్థ్యంతో మరో పంపింగ్ స్టేషన్ నిర్మాణానికి ఆమోదం తెలపనుంది కేబినెట్. పలు సంస్థలకు భూ కేటాయింపులకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలియజేయనుంది.

### 42శాతం రిజర్వేషన్ల కోసం

# గట్టిగా యత్నించాం



పార్టీలు మాపై నిందలు వేస్తున్నాయి. కానీ ప్రజలు అమాయకులు కాదు, బీసీ సంఘాల నాయకులు అంతకంటే అమాయకులు కాదు. ఎంపిరికల్ డాటా లేకుండా రిజర్వేషన్ ఇవ్వలేమని కోర్టు అప్పటికే చెప్పింది. అందుకే మేము శాస్త్రీయంగా సిపెక్ సర్వే నిర్వహించాం. దానిని బిల్లు రూపంలోకి తెచ్చాం. ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తపడ్డాం అని స్పష్టం చేశారు. మేము అసెంబ్లీలో ఆమోదించిన బిల్లు గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉంది. తెలంగాణ శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన బిల్లును ఆపింది ఎవరు? బీజేపీ ప్రభుత్వం కదా? వాళ్లే బీసీలకు న్యాయం అడ్డుకుంటున్నారు. బీఆర్ఎస్ 50 శాతం స్లాబ్ దాటకుండా చట్టం చేసిందంటే అదే నిరూపణ. బీసీల నోటికాడి ముద్దను రెండు పార్టీలు లాక్కున్నాయని భట్టి విమర్శించారు.

## బీసీలను మరోసారి మోసం చేసిన కాంగ్రెస్

హైదరాబాద్,అక్టోబర్౯ష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మరోసారి మోసం చేసిందని మాజీ మంత్రి గంగుల కమలాకర్ ఆరోపించారు. గురువారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్‌తో కలసి ఆయన మాట్లాడారు. బీసీల రిజర్వేషన్ జీఓ ద్వారా సాధ్యం కాదని, రాజ్యాంగ సవరణ జరిగితేనే ఫలితం ఉంటుందని ప్రతి అసెంబ్లీ సమావేశాల్లో స్పష్టంగా చెప్పామని పేర్కొన్నారు. ఈ విషయంలో తమిళనాడు వెళ్లి కూడా అధ్యయనం చేసి వచ్చి వివరించామన్నారు. బీసీలను అవమానం చేసేలా ప్రభుత్వం వ్యవహరించిందని విమర్శించారు. జీఓ న్యాయస్థానంలో నిలబడదని సీఎం, మంత్రులు, అందరికీ తెలుసని అన్నారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చి ఎన్నికలు జరపాల్సిందేనని డిమాండ్ చేశారు.బీహార్, మహారాష్ట్ర ప్రభుత్వాలు చేసిన తప్పిదాలు చేయవద్దని కోరారు. రాహుల్ గాంధీ ప్రధాని అయ్యాకే బీసీ రిజర్వేషన్లు పెంచుతామన్న రేవంత్ రెడ్డి

జీవో ఎందుకు ఇచ్చారు. 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్దత కల్పిస్తామని జీఓ ఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు. బీసీలు ఏం చేస్తారు లే అని రేవంత్ రెడ్డి ప్రభుత్వం చెల్లని జీవో ఇచ్చిందని ఆరోపించారు.

## సర్కార్ నడవట్లేదు..సర్కస్ నడుపుతున్నారు

హైదరాబాద్,అక్టోబర్9( రాష్ట్రంలో సర్కారు నడపట్లేదు.. సర్కస్ నడుపుతున్నారని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. బస్ భవన్ వద్ద నిరసనలో భాగంగా ఆయన మాట్లాడారు. ఉదయం మా పార్టీ నేతలను గృహ నిర్బంధం చేశారు.. తర్వాత వెళ్లవచ్చన్నారు. ఇక్కడికి వచ్చాక మళ్లీ అరెస్టు చేస్తున్నారు. ఏం చేస్తున్నారో అర్థం కావట్లేదు. ఉచిత బస్సు పథకం పెట్టి ఆర్టీసీని నష్టాల్లోకి నెట్టారు. ఆ నష్టాలను భరించాల్సింది ప్రభుత్వమే. మహిళలకు ఉచిత బస్సు కల్పించి.. పురుషులకు రెట్టింపు వసూళ్లు చేస్తున్నారు. ఒక్కో కుటుంబంపై టికెట్ ధరల భారం పెరిగింది. ఆర్టీసీ బస్సు పాసుల ధరలు 25 శాతం పెంచారు. మెట్రో నిర్వహిస్తున్న ఎల్ అండ్ టీని తరిమేశారు. మెట్రో, ఆర్టీసీ లేకుండా మొత్తం ప్రైవేటుపరం చేసే కుట్ర జరుగుతోందని కేటీఆర్ అన్నారు. అనంతరం బస్ భవన్‌లో ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డికి భారత రాష్ట్ర సమితి నేతలు వినతిపత్రం అందజేశారు. కేటీఆర్, హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, పద్మారావు తదితరులు వెళ్లారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పెంచిన ఆర్టీసీ బస్సు ఛార్జీలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెంచిన ఆర్టీసీ బస్సు ఛార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ చలో బస్ భవన్‌కు బీఆర్ఎస్ పిలుపునిచ్చింది.

# స్థానిక సంస్థల ఎన్నికల పక్రియపై అన్ని పరిస్థితులను ఎదుర్కొంటూ వెళుతున్నాం

(మొదటి పేజి (తరువాయి)

పీసీసీ నిర్ణయించే వరకు రాజకీయ ప్రకటనలు చేయవద్దు. హైకోర్టులో బీసీ రిజర్వేషన్ల కేసుపై పీసీసీ చీఫ్ పర్యవేక్షించాలి. ఉన్నత న్యాయస్థానం తీర్పు తర్వాత తదుపరి కార్యాచరణపై రాత్రి మరో భేటీ నిర్వహిస్తాం. తొలివిడత కోసం రాత్రికి అభ్యర్థుల జాబితా సిద్ధం కావాలని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ క్రమంలో ఎన్నికల పక్రియను ముందుకు తీసుకెళ్లేందుకు అన్ని పరిస్థితులను ఎదుర్కొని ముందుకెళుతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం కాంగ్రెస్ నేతలతో పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ జూమ్ మీటింగ్ నిర్వహించారు. స్థానిక ఎన్నికలు, నామినేషన్ పక్రియపై పార్టీ నేతలకు దిశానిర్దేశర చేసిన పీసీసీ చీఫ్. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొని నేతలను ఉద్దేశించి మాట్లాడారు. నేటి నుంచి ఎంపీటీసీ, జెడ్పీటీసీ మొదటి విడత నామినేషన్ల పక్రియ ప్రారంభమైందన్నారు. వివిధ జిల్లాలకు సంబంధించిన ఇంచార్జి మంత్రులు ముఖ్య నాయకులతో సమావేశమై రిజర్వేషన్ల దామాషా ప్రకారం అభ్యర్థులన్ను ÷నైల్ చేయాలని సూచించారు. పూర్తిస్థాయిలో సమయం కేటాయించి నామినేషన్ల పక్రియకు సమయం కేటాయించాలన్నారు. పీసీసీ లీగల్ టీమ్ నుంచి నామినేషన్ అప్లికేషన్‌కు సంబంధించి మోడల్ ఫార్మాట్ క్షేత్రస్థాయికి పంపించాలని సూచించారు. గాంధీ భవన్‌లో లీగల్ అంశాలను నివృత్తి చేసేందుకు కో- ఆర్డినేషన్ కమిటీ ఏర్పాటు చేసి టోల్ ఫ్రీ నంబర్ అందుబాటులో ఉంచాలని నేతలకు తెలిపారు. ఎన్నికల పక్రియపై అవగాహన ఉన్నవారు కమిటీలో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎంపీపీలు, జెడ్పీ చైర్మన్ పదవుల ఎంపికపై పీసీసీ చర్చించి నిర్ణయం తీసుకుంటుందని.. అప్పటివరకు వాటిపై రాజకీయంగా ఎలాంటి ప్రకటనలు చేయొద్దని సీఎం ఆదేశించారు. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో జరిగే వాదనలు ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలని సూచించారు. హైకోర్టులో బీసీ రిజర్వేషన్ కేసుపై పీసీసీ అధ్యక్షుడు పర్యవేక్షణ చేయాలని సీఎం తెలిపారు. కోర్ట్ తీర్పు తరవాత తదుపరి కార్యాచరణ కోసం రాత్రికి మరో సమావేశం ఉంటుందన్నారు. తొలివిడత కోసం రాత్రికి అభ్యర్థుల జాబితా సిద్ధం కావాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

## రాష్ట్రంలో భారీగా ఐఎఎస్‌ల బదిలీ

- వైద్యారోగ్యశాఖ డైరెక్టర్‌గా కేవీఎన్ చంద్రశేఖర్‌బాబు
- వ్యవసాయశాఖ డైరెక్టర్‌గామనజీర్ జిలానీ సమూన్
- ఏపీపీఎస్‌సీ సెక్రటరీగా పి.రవి శుభాష్

అమరావతి,అక్టోబర్9 రాష్ట్రంలో భారీగా ఐఎఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. మొత్తం 31 మంది అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా గురువారం ఆదేశాలు జారీ చేశారు. వీరిలో వివిధ సంస్థల డైరెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, సబ్ కలెక్టర్లు బదిలీ అయిన వారిలో ఉన్నారు. వైద్యారోగ్య,కుటుంబ సంక్షేమ డైరెక్టర్‌గా కేవీఎన్ చంద్రశేఖర్‌బాబు ,వ్యవసాయశాఖ డైరెక్టర్: మనజీర్ జిలానీ సమూన్, ఏపీపీఎస్‌సీ సెక్రటరీ: పి.రవి శుభాష్, ఏపీఎస్‌పీడీసీఎస్ చైర్మన్ అండ్ ఎండీ: శివశంకర్ లోతేటి, ఏపీ పౌరసరఫరాల కార్పొరేషన్ వైస్ చైర్మన్, ఎండీ:ఎస్.ఢిల్లీరావు, ఇంటర్ విద్య డైరెక్టర్: పి.రంజిత్ బాషా, ఏపీ హౌసింగ్ బోర్డు కార్పొరేషన్ వైస్ చైర్మన్, ఎండీ: పి.అరుణ్‌బాబు, కె ఎస్ విశ్వనాథ్,సివిల్ సప్లైస్ అండ్ ఎక్స్ అఫిషియో డిప్యూటీ సెక్రటరీ (వినియోగదారుల వ్యవహారాలు) : ఆర్ గోవిందరావు, ఏపి స్టేట్ కమిషన్ ఫర్ షెడ్యూల్ క్యాస్ట్ సెక్రటరీ: ఎస్ చిన్న రాముడు, ఏపి ట్రాన్స్ కో జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్: జి సూర్యసాయి ప్రవీణ్ చంద్, డెవలప్‌మెంట్ కార్పోరేషన్ వీసీ ఎండీ: ప్రసన్న వెంకటేష్.,యువజన సర్వీసులు,ఎండి ఏపి సొసైటీ ఫర్ ట్రైనింగ్ అండ్ ఎంఎ÷-లాయిమెంట్ ప్రమోషన్ కమిషనర్ భరణి (ఐఎఫ్ఎస్ అధికారి), అల్లూరి సీతారామరాజు జిల్లా జాయింట్ కలెక్టర్, అడిషనల్ డిస్టిక్ట్ మేజిస్ట్రేట్: తిరుమణి శ్రీపూజిత నియమితులయ్యారు.

# రూ.323 కోట్లతో ఉప్పాడ సీ ప్రొటెక్షన్ వాల్

(మొదటి పేజి (తరువాయి)

ఉప్పాడ సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మాణంపై ఈ నెల 14న సమావేశం ఉందని గుర్తు చేశారు. ఉప్పాడ సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మాణంపై ఈనెల 14న సమావేశం నిర్వహిస్తామని, అలానే ఉప్పాడ సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మిస్తామని మత్స్యకారులకు పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారు. ఇక పవన్ కల్యాణ్ మాట్లాడుతూ..' రూ.323 కోట్లతో సీ ప్రొటెక్షన్ వాల్ నిర్మాణానికి కేంద్రం సానుకూలం ఉంది. ఉప్పాడ-కొణపాక మధ్య తీరరక్షణ పనులు ప్రారంభించాం. పరిశ్రమల వ్యర్థాల శుద్ధిపై మూడు విడతల్లో పరిశీలిస్తాం. మత్స్యకారులు ఎక్కడికి చెబితే అక్కడికి మూడ్రోజుల్లో వస్తాను. వ్యర్థాలు ఎక్కడ కలుస్తున్నాయో.. అక్కడికే బోటులో వెళ్తాను. ప్రజలను వంచించాలని నాకు ఎప్పుడూ ఉండదు. ప్రజలకు న్యాయం చేయలేనప్పుడు రాజకీయాలు వదిలేసి వెళ్లిపోతాను. 100 రోజుల సమయం ఇస్తే.. కాలుష్యం తగ్గింపుపై ప్రణాళిక రూపొందిస్తాను' అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. కాకినాడలోని కలెక్టరేట్ లో ఉప్పాడ ప్రాంతానికి చెందిన మత్స్యకార ప్రతినిధులు, అధికారులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మత్స్యకారులతో



మాట్లాడిన పవన్ వారి సమస్యలను తెలుసు కున్నారు. ఈ సమావేశంలో ఉప్పాడ మత్స్యకారుల సమస్యలపై చర్చించామని పవన్ కల్యాణ్ తెలిపారు. చేపల వేటపై 7 వేలకు పైగా కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని, వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు ఏటా రూ.20 వేలు ఇస్తున్నామని డిప్యూటీ సీఎం అన్నారు. పరిశ్రమల వ్యర్థాల వల్ల మత్స్య సంపద తగ్గిపోతోందనే ఆందోళన ఉందన్నారు. పరిశ్రమలకు వ్యతిరేకం కాదని మత్స్యకారులు చెబుతున్నారు. పరిశ్రమల వ్యర్థాల వల్ల మత్స్యసంపద తగ్గిపోతుందని ఆందోళన చెందుతున్నారు. వ్యర్థాలను శుద్ధి చేయకుండా వదలడం వల్ల మత్స్యసంపద దెబ్బతింటుందని చెబుతున్నారు.

ఈ సమస్యను మనమంతా కలసి పరిష్కరించుకుందామని హామీ ఇచ్చారు.

# స్థానిక ఎన్నికల ప్రక్రియకు బ్రేక్

(మొదటి పేజి (తరువాయి)

ఈ మేరకు బీసీ రిజర్వేషన్లపై విచారణను 4 వారాలపాటు వాయిదా వేసింది. అనంతరం రెండు వారాల్లోపు అన్ని పార్టీలు కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశించింది. గురువారం బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో రెండో రోజు వాదనలు జరిగాయి. ఈ సందర్భంగా ప్రభుత్వ వాదనలు విన్న న్యాయస్థానం.. తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేలా జారీ చేసిన జీవో 9పై హైకోర్టు స్టే విధించింది. అయితే, జీవో 9 విడుదల అనంతరం హైకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ మేరకు బుధవారం పిటిషన్లపై న్యాయస్థానం విచారణ చేపట్టి నేటికి వాయిదా వేసింది. ఇవాళ మరోసారి విచారణ చేపట్టిన ధర్మసనం.. ప్రభుత్వం తరపు వాదనలు విని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో రాష్ట్రంలో ఎన్నికల షెడ్యూల్ తాత్కాలికంగా నిలిచిపోయింది. రాష్ట్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం తరఫున సమగ్రమైన కౌంటర్‌ను దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశించింది. ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేసిన తర్వాత.. రెండు వారాల్లోపు కౌంటర్ దాఖలు చేయాలని పిటిషనర్లకు సూచించింది. హైకోర్టు ఆదేశాలతో స్థానిక సంస్థల ఎన్నికల పక్రియపై సందిగ్ధత నెలకొంది. ఈ క్రమంలో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు ఇస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 9పై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై స్టే ఇచ్చింది. రిజర్వేషన్ల అంశంపై విచారణను ఆరువారాలకు వాయిదా వేసింది. నాలుగు బీసీ రిజర్వేషన్లపై రెండురోజుల పాటు సుదీర్ఘంగా వాదనలు విన్న ధర్మాసనం ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

గురువారమే స్థానిక సంస్థల ఎన్నికల కోసం నోటిఫికేషన్ విలువడింది. నోటిఫికేషన్‌పై సైతం హైకోర్టు స్టే విధించింది. దాంతో ఎన్నికల పక్రియ నిలిచిపోనున్నది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు కోసం ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల జీవో నంబర్ 9ని జారీ చేసింది. ఈ జీవోను సవాల్ చేస్తూ బుట్టెంబారి మాధవరెడ్డి, సముద్రాల రమేశ్ హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. బీసీ రిజర్వేషన్లకు మద్దతుగా ఆర్ కృష్ణయ్య, వీ హన్మంతరావుతో పాటు పలువురు ఇంప్లీడ్ పిటిషన్లు వేశారు.

## బిహార్ ఎన్నికల్లో ఏఐ వీడియోలపై ఆంక్షలు

.ఎలాంటి ప్రచారం చేయకూడదని స్పష్టం చేసింది. స్వేచ్ఛాయుత వాతావరణంలో, న్యాయబద్ధంగా ఎన్నికలు జరిగేలా ఈ చర్య తీసుకున్నట్టు చెప్పింది కృత్రిమ మేధ దుర్వినియోగం కాకూడదని పేర్కొంది. ఏఐతో తప్పుదారి పట్టించే సమాచారాన్ని వ్యాప్తి చేయడం వంటి చర్యలకూ దూరంగా ఉండాలని పేర్కొంది. ఇతర సందర్భాల్లో ఏఐ వాడిన సమయంలో ఈ విషయాన్ని ఆయా డిజిటల్ కంటెంట్‌పై కనబడేనలా చూపించాలని కూడా ఎన్నికల సంఘం పేర్కొంది. సోషల్ మీడియాపై దృష్టి పెట్టేందుకు ఇప్పటికే ఈసీ పలు చర్యలు తీసుకుంది. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. ఈసీ తాజా ప్రకటనతో ఏఐ వీడియోలు మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్‌లో(ఎమ్‌సీసీ) పరిధిలోకి వచ్చాయి. దీంతో, ఏఐకి సంబంధించిన నిబంధనలకు అన్ని పార్టీలు కచ్చితంగా కట్టుబడి ఉండాలి. ఎమ్‌సీసీ ప్రకారం, ఇతర పార్టీల ప్రోగ్రామ్‌లు, విధానాలపైనే రాజకీయ కామెంట్స్‌ను పరిమితం కావాలి. వ్యక్తిగత జీవితాలు, ప్రజాజీవితంతో నిమిత్తం లేని అంశాలను ప్రచారంలో వినియోగించకూడదు. వాస్తవాలను వక్రీకరించడం, తప్పుడు ఆరోపణలు గుప్పించడం కూడా చేయకూడదు. నవంబర్ 6 - 11 తేదీ మధ్య బిహార్ ఎన్నికలను రెండు దశల్లో నిర్వహించనున్నారు. నవంబర్ 14న తుది ఫలితాలను విడుదల చేస్తారు. ఈసారి ఎన్నికల నిర్వహణలో సుమారు 8.5 లక్షల మంది ప్రభుత్వ సిబ్బంది పాల్గొననున్నారు.

## అభివృద్ధిని అడ్డుకునే కుట్రలో జగన్

అమరావతి,అక్టోబర్9

అభివృద్ధిని అడ్డుకునేందుకు జగన్ అనేక కుట్రలు చేస్తున్నారని వైద్యారోగ్య శాఖమంత్రి సత్యకుమార్ యాదవ్ విమర్శించారు. కోర్టుల్లో పిటిషన్లు వేసిన సందర్భాలూ చాలా ఉన్నాయన్నారు. గురువారం మీడియాతో ఆయన మాట్లాడారు. పేదలకు మంచి చేయాలనే పీపీపీ విధానంలో మెడికల్ కళాశాలల నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయించింది. మెడికల్ కళాశాల్లో ఎన్ని మొండి గోడలు ఉన్నాయో అందరూ చూశారు. పీపీపీ విధానంలో ప్రైవేటుకు అమ్మేస్తున్నారంటూ వైకాపా నేతలు అసత్య ప్రచారం చేస్తున్నారు.

# అన్నదాతలకు అందుబాటులోనే అవసరమైన యూరియా సరఫరా

**"పి ఎ సి ఎస్ చైర్మన్ కె.వి నాయుడు"**



ఐ ఎన్ బి టైమ్స్ : నాయుడుపేట ప్రతినిధి, అక్టోబర్ 9

పెళ్లకూరు మండల పరిధిలో ఉన్న అన్నదాతలకు అవసరమైనంత యూరియా నిల్వలను ఆయా గ్రామ సచివాలయాల పరిధిలో ఉన్న రైతు భరోసా కేంద్రాల్లో యూరియా నిల్వలను ఏర్పాటు చేస్తామని చిల్లకూరు పిఎసిఎస్ చైర్మన్ కె.వి నాయుడు ప్రకటనలో తెలియజేశారు. గురువారం

మొదటి విడతగా చిల్లకూరు సొసైటీ, నెల బల్లి రైతు భరోసా కేంద్రంలో ఒక్కో లోడ్ దిగుమతి అయినట్లు తెలిపారు. మండల పరిధిలోని ప్రతి రైతు భరోసా కేంద్రాల్లో రెండో విడత కింద యూరియా సరఫరా కానున్నట్లు పేర్కొన్నారు. ఆయా పరిధిలో ఉన్న వ్యవసాయ శాఖ సహాయకులు ద్వారా వారు వేస్తున్న వరి సాగు విస్తీర్ణాన్ని బట్టి రైతు పాస్ ఒక పుస్తకం ద్వారా, కౌలుదారులు కూడా యూరియా కార్డు ద్వారా పొందాలని సూచించారు. అపోహలు నమ్మవద్దు, ఏ అవసరం ఉన్న సొసైటీ కేంద్రానికి వచ్చి వారికి అవసరమైన రసాయనిక, ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు పొందవచ్చని తెలియజేశారు. వరి సాగు సమయంలో వ్యవసాయదారులు సలహాలు సూచనల కోసం మండల కేంద్రంలో ఉన్న వ్యవసాయ అధికారిని నుండి సలహాలు పొందాలని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్వర్ణముఖి ఆనకట్ట చైర్మన్ దామెర ప్రసాద్ నాయుడు, వ్యవసాయ సంచాలకులు నాగార్జునసాగర్, మండల వ్యవసాయ అధికారిని విజయభారతి, ఏవో పుట్టయ్య, వి ఏ ఏ సుమతి రైతులు పాల్గొన్నారు.

## కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నేటి నుంచి అయ్యప్ప స్వాములకు బిక్ష...



ఐ ఎన్ బి టైమ్స్, గోకవరం ప్రతినిధి, అక్టోబర్ 9...

ఈ నెల 10వ తేదీ నుంచి గోకవరం ఎస్. కే కల్యాణ మండపంలో అయ్యప్ప స్వాములకు మధ్యాహ్నానం పూట బిక్ష ఏర్పాటు చేస్తున్నట్లు విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప స్వాములతో పాటు ఇతర మాలలు వేసిన స్వాములకు వారి దీక్ష పూర్తి అయ్యో వరకు నియమ నిష్టాలతో, రుచికరమైన వివిధ రకాల వంటకాలతో ప్రతి రోజు మధ్యాహ్నానం పూట బిక్ష ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. గత ఏడాది కూడా స్వాములందరికీ బిక్ష ఏర్పాటు చేయడం జరిగిందని, గోకవరం మండలంతో పాటు పలు ప్రాంతాల నుంచి స్వాములు వచ్చి బిక్షను స్వీకరించారన్నారు. అదే స్ఫూర్తితో ఈ ఏడాది కూడా స్వాములకు బిక్ష కార్యక్రమం చేపట్టామన్నారు. స్వాములందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కంబాల శ్రీనివాసరావు కోరారు....

## కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీఎస్టీ పై జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ వైద్య సేవలపై ప్రజలకు అవగాహన సమావేశాలు.




ఐ ఎన్ బి టైమ్స్ రాజుపాలెం ప్రతినిధి అక్టోబర్ 9.ఈ రోజు రాజుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని విలేజి హెల్త్ క్లినిక్ లల్లో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీఎస్టీపై జీఎస్టీ–సూపర్ సేవింగ్స్ వైద్య సేవలపై జీఎస్టీ తగ్గింపు పై గ్రామ ప్రజలకు అవగాహనా సమావే శంలు ఏర్పాటు చేసినారు. అందులో రాజుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన సమావేశం లో డాక్టర్ వి. రవితేజనాయక్ మాట్లాడుతూ పేదలకు ప్రజా ఆరోగ్య విషయంలో సూపర్ గిఫ్ట్ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం ప్రజలకు ఆర్థికముగా ఆదాయం చేకూరుతుందని, వాటిలో జీవిత ఆరోగ్య భీమ సేవలు పై 18 % నుంచి 0% వరకు తగించ్చినారు, వివిధ రకాల మందులపై గతములో 12% ఉన్న వాటిని ఇప్పుడు 5% వరకు జీఎస్టీని తగించ్చారని డాక్టర్ రవితేజ నాయక్ తెలియచేసినారు. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి కమర్షియల్ టాక్స్ అసిస్టెంట్ మేనేజర్ కె. గోపాలరావు పేద ప్రజలు ఉపయోగంచే వివిధ రకాల వస్తువుల పై జీఎస్టీ తగ్గించట వలన ప్రజలకు డబ్బు సేవు చేసుకోవచ్చని తెలియచేసిన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీస్ వసంతరావు, హెల్త్ విజిటర్ ఉషారాణి, ఎమ్.ఎల్.ఎచ్.పి.లు ప్రియదర్శిని, అలేఖ్య, లక్ష్మి దుర్గ, ఏ.ఎన్.ఎమ్ లు, అంగనివాడి కార్యకర్తలు రాజ్యలక్ష్మి, అచ్చమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గున్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ దహన ఘటనపై గూడూరులో నిరసన కార్యక్రమం

ఐ ఎన్ బి టైమ్స్: గూడూరు ప్రతినిధి, అక్టోబర్ 9 చిత్తూరు జిల్లా, గంగాధర నెల్లూరు నియోజకవర్గంలోని వెదురు కుప్పం మండలం, దేవళంపేట నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన సంఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది. దీనిని ఖండిస్తూ ఎన్నో కుల నిరసనలు చేపట్టి, బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేయడం జరిగింది. ఇదే నేపథ్యంలో దళిత శాసనసభ్యులు గూడూరు కు చెందిన ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్, సులూరుపేట శాసనసభ్యురాలు డాక్టర్ నెలవల. విజయశ్రీ, మాజీ మంత్రి పరసా వెంకటరత్నం ఆధ్వర్యంలో గూడూరు టవర్ క్లాక్ సెంటర్ నందు భారీ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. వందలాది దళిత నాయకులు కార్యకర్తల మధ్య ఎమ్మెల్యేలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి పూలమాల వేశారు. ఈ సందర్భంగా పాశం సునీల్ కుమార్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత అందరికీ దైవ సమానుడైన అంబేద్కర్ విగ్రహాన్ని తగులు పెట్టడం నీచమైన చర్యగా అభివర్ణించారు. ప్రతిపక్ష వైసిపి నాయకులు కుల వివక్ష చూపిస్తూ, ప్రక్కనే వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం ఉన్న, దానికి నిప్పి పెట్టకుండా అంబేద్కర్ విగ్రహాన్ని తగులబెట్టడంపై ఆ పార్టీ నాయకుడి నీచమైన సంస్కృతి బట్టబయలైన్దన్నారు. ఖబడ్దార్ మా ఓట్లు వేసుకుని, మమ్ములను వాడుకొని మా ఆదర్శ దైవాన్ని నిప్పంటించడం దళితులను దహించినట్లేనన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సూళ్లూరుపేట ఎమ్మెల్యేనెల వ విజయశ్రీ మాట్లాడుతూ ప్రతిపక్ష పార్టీ నాయకులు ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడుతూ, కూటమి నాయకులపై నేపాన్ని నెట్టడం మంచి పద్ధతి కాదని ఖండించారు. ఆ పార్టీ నాయకుల రక్తంలోనే అవినీతి అక్రమాల డిఎన్ఏ ఉందని విమర్శించారు. గత ప్రభుత్వ ప్రభుత్వంలో సులూరుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే పదేళ్లు పరిపాలించిన పల్లె ప్రగతిని గాలికి వదిలేసారని. మా నాయకుడు అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మన భారత ప్రభుత్వం అనుసరిస్తూ పరిపాలన చేస్తుందని గుర్తు చేశారు. ఇలాంటి నీచమైన కార్యక్రమాలకు పాల్పడితే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. అదేవిధంగా





మాజీమంత్రి పరసా వెంకటరత్నం మాట్లాడుతూ ఆనాడు రాజ్యాంగాన్ని నిర్మించేందుకు ఎవరు ముందుకు రాకుంటే మహాత్మా గాంధీనే అంబేద్కర్ పేరును ప్రతిపాదించి ఆయన మేధాశక్తిని గుర్తించాడన్నారు.పలు దేశాల రాజ్యాంగాలను

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం యువ నాయకుడు శ్రీపతి బాబు, దార్ల రాజేంద్ర, చిన్నారావు, తదితరులు పాల్గొన్నారు.

## అడిగొప్పల అమ్మవారి హుండీ ఆదాయం



ఐ ఎన్ బి టైమ్స్ దుర్గి ప్రతినిధి అక్టోబర్ 9:

పల్నాడు జిల్లా, దుర్గి మండలం, అడిగోప్పల గ్రామంలో ,

శ్రీ నిదానంపాటి శ్రీలక్ష్మీ అమ్మవారి దేవస్థానం నందు అమ్మవారి భక్తులు కానుకలు,ముడుపులు హుండి నందు సమర్పించిన వాటిని దేవాలయం వ్యవస్థాపక ధర్మకర్త యాగంటి వెంకటేశ్వర్లు,పర్యవేక్షణ అధికారిగా శ్రీ జగన్నాథ స్వామి గ్రూపు దేవస్థానములు సహాయ కమిషనర్,కార్యని ర్వహణాధికారి టి.సుభద్ర పర్యవేక్షణలో దేవస్థానం సిబ్బంది,భక్తులు లెక్కించగా 82 రోజులకు గాను అమ్మవారి హుండీ ఆదాయం రూ 50,17,019/-ఆదాయము వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి మరియు అసిస్టెంట్ కమిషనర్ శ్రీ కె.ఆదిశేష నాయుడు తెలిపారు.

## వరదయ్యపాలెంలో విషాదం కళాశాలకు వెళుతూ తిరిగిరాని లోకాలకు

**రైలుప్రమాదంలో వరదయ్యపాలెం విద్యార్థి సంతోష్ దుర్మరణం**



ఐ ఎన్ బి టైమ్స్, వరద య్యపాలెం అక్టోబర్ 9:వరదయ్యపాలెం బజారు వీధిలో పోలీస్ స్టేషన్ సమీ పంలో గల కృష్ణవేణి మినుకు పరంధామయ్య (చెన్నవారి పాలెం) దంపతుల ద్వితీయ కుమారుడు ఇంటర్ సెకండ్ ఇయర్ విద్యార్థి సంతోష్ (18) రైలు ప్రమాదంలో దుర్మరణం చెందాడు. ఈ దుర్ఘటన ఆ తల్లిదండ్రులకు తీరని కడుపు కోత మిగిల్చగా, గ్రామంలో విషాదాన్ని నింపింది.దసరా సెలవుల అనంతరం గురువారం ఉదయం నెల్లూరు కళాశాలకు తన స్నేహితులతో కలిసి తడ నుంచి రైలులో బయలుదేరిన సంతోష్ మార్గ మధ్యలో నాయుడుపేట వద్ద రైలు నుంచి కింద పడి అక్కడిక్కడే దుర్మరణం చెందాడు.

ఈ విషాద వార్త విన్న తల్లిదండ్రుల ఆర్త నాదాలు అందరినీ కలచివేసింది. తమ కళ్ళముందే సంతోష్ రక్త మడుగులో దుర్మరణం కావడంతో స్నేహితులు సైతం కన్నీటి పర్యంతమైనారు.

## మాచర్ల IJU సభ్యులుగా ఎన్నికైన గాడిపర్తి శ్రీనివాస్ రావు కి ఘన సన్మానం



ఐ ఎన్ బి టైమ్స్ మాచర్ల ప్రతినిధి అక్టోబర్ 9

మాచర్ల నియోజకవర్గ జర్నలిస్టుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జర్నలిస్టుల సమస్యలపై విస్తృతంగా చర్చించారు. జర్నలిస్టులకు ఇంటి నివేషణ స్థలాల కోసం ఎమ్మెల్యే తో మాట్లాడటం... జర్నలిస్టులు అందరికీ అక్రిడేషన్ కార్డులు వచ్చేలా కృషి చేయడం .. జర్నలిస్టుల కోసం ఫండ్ ఏర్పాటు చేసి అందర్నీ ఆదుకునే దిశగా చర్చ జరిగింది. మాచర్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు శ్రీరామ్మూర్తి, %×జీఖ% సభ్యులు గాడిపర్తి శ్రీనివాసరావు, నియోజకవర్గ యూనియన్ నేతలు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధుల కథనాల పుస్తకాన్ని గ్రామస్తులకు అందజేసిన బీసీ కొండలు



ఐ ఎన్ బి టైమ్స్, వెల్దుర్తి మండలం ప్రతినిధి, అక్టోబర్ 09బీ

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని పట్లవీడు గ్రామంలో భారతదేశ స్వాతంత్ర్య సమరయోధుల కథనాల పుస్తకాన్ని పట్లవీడు గ్రామ ప్రజలకు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బత్తుల ఏడుకొండలు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల కథనాలను గుర్తుచేస్తూ అద్భుతమైన పుస్తకాన్ని రచించిన జర్నలిస్ట్ పాగళ్ళ చంద్రశేఖర్ కి అభినందనలు తెలియజేశారు. గతంలో పల్నాడులో పరమేశ్వరుడు, జేబియర్ విక్టరీ, టు గుడ్ విలేజ్ ముటుకూరు,స్వాతంత్ర్య సమరయోధుల అనే పుస్తకాలను రచించిన జర్నలిస్ట్ చంద్రశేఖర్ పట్లవీడు గ్రామానికి చెందిన వ్యక్తే కావడం మాకు ఎంతో గర్వకారణం,ఆనందాన్ని కలగ జేసిందని మరి ఇలాంటి పుస్తకాలు మరెన్నో రచిస్తూ తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును పొందుతూ పట్లవీడు గ్రామానికి మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చి పెట్టాలని, పుట్టిన ఊరును మరువద్దని, జీవితంలో అనేకమైన ఉన్నత శిఖరాలను అవరోధించాలని బత్తుల ఏడుకొండలు కోరారు. ఈ కార్యక్రమంలో బత్తుల ఏడుకొండలు ( బీసీ కొండలు), తాటికొండ పకీర రెడ్డి, కొండా ముసలయ్య, బోయిన చిన్న లింగయ్య, గుండెబోయిన లింగారావు, షేక్ మహబూబ్ బాషా, బీరవల్లి అంజిరెడ్డి, దేవరకొండ కాజా, గంగనబోయిన వెంకటేశ్వర్లు పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధికంగా పెయిన్ కిల్లం మందుల వాడకంతో మూత్రపిండ వ్యాధులకు అవకాశం

**' తిరుపతి రుయా వైద్య బృందం వెల్లడి "**



ఐ ఎన్ బి టైమ్స్ : సూళ్లూరుపేట, అక్టోబర్ 8
ప్రజల అవగాహన లోపం, అత్యధికంగా పెయిన్ కిల్లర్ మందులు వాడకంతో మూత్రపిండ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని తిరుపతి రుయా హాస్పటల్ నుండి వచ్చిన వైద్య బృందం ఓ నిర్ణయానికి వచ్చారు. బుధవారం రుయా ఆసుపత్రి స్పెషలిస్ట్ యూరాలజీ, నెఫ్రాలజీ డాక్టర్లు దొరవారిసత్రం మండల పరిధిలోని పాలెంపాడు గ్రామంలో అత్యధిక కిడ్నీ వ్యాధిగ్రస్తులు ఉండాలని అధికారుల ఆదేశాలతో వైద్య బృందం సందర్శించారు. వారు అనుకున్నట్లు త్రాగు నీటి ద్వారా కిడ్నీ వ్యాధులు వచ్చే అవకాశాలు లేవని, కిడ్నీ వ్యాధిగ్రస్తులంతా యాంటీబయోటిక్స్, పెయిన్ కిల్లర్స్ వాడకంతోనే మూత్రపిండ వ్యాధికి గురై ఉంటారని ఓ నిర్ణయానికి వచ్చారు. అదేవిధంగా అనుమానం ఉన్న రోగులు అల్ట్రా స్కాన్ అబ్డామిన్ చేసినట్లయితే వ్యాధి నిర్ధారణ చేయవచ్చుని, తెలియజేశారు. ఆరుగురు వ్యక్తులను ఈ స్కానింగ్ చేసేందుకు తిరుపతి ఏరియా ఆసుపత్రికి రెఫర్ చేశారు. గ్రామంలోని రోగులను పర్యవేక్షించి వారి నుండి కొంత సమాచారాన్ని సేకరించారు. గ్రామంలోని ప్రజలందరూ స్థానికంగా ఉన్న బోరు బావి నీటిని సేవించవద్దని సూచించారు. సురక్షితమైన మంచినీటిని త్రాగు నీటి వనరులుగా వాడుకోవాలని వెల్లడించారు. వైద్య సిబ్బంది ద్వారా పాలెంపాడు గ్రామంలో రోగగ్రస్తుల సంఖ్య, డయాలసిస్ పొందిన వారి వివరాలు, వ్యాధి ప్రారంభం దశ నుండి అని వివరాలను సేకరించారు. నీటి ద్వారా కిడ్నీ వ్యాధిన పడుతున్నామని ఉన్న అపోహలను తొలగించుకోవాలని తెలియజేస్తూ, డాక్టర్ సలహాలు లేకుండా ఏ ఔషధాలు విరివిగా వాడకుండా మీ ఆరోగ్యాలు జాగ్రత్తగా కాపాడుకోవాలని సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో, సిహెచ్ఓ, ఎం ఎల్ హెచ్ పి, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

# వన్యప్రాణుల సంరక్షణ మన అందరి బాధ్యత

**" ఎఫ్ ఆర్ ఓ సౌజన్య రెడ్డి"**




ఐ ఎన్ బి టైమ్స్: సూళ్లూరుపేట ప్రతినిధి, అక్టోబర్ 8
ప్రకృతిలో జీవరాసులైన వన్య ప్రాణులను సంరక్షణ బాధ్యత మనందరిపై ఉందని వన్యప్రాణి విభాగం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సౌజన్య రెడ్డి వెల్లడించారు. బుధవారం విదేశీ పక్షుల విడిది కేంద్రమైన నేలపట్టు పక్షుల కేంద్రంలో" వైల్డ్ లైఫ్ వారోత్సవ ముగింపు కార్యక్రమాన్ని" ఏర్పాటు చేశారు. ఏకొల్లు ఉన్నత పాఠశాల విద్యా ర్థులకు నేచర్ క్యాంప్ నిర్వహించి ప్రకృతిలో వన్యప్రాణులు పాత్ర- వాటి ఉపయోగాలను గురించి విద్యార్థులకు క్విజ్ పోటీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎఫ్ ఆర్ వో మాట్లాడుతూ ప్రకృతి నేస్తాలైన పలురకాల జంతు పక్షి జాతులు గురించి అవగాహన కల్పించారు. మన నేలపట్టు పక్షుల కేంద్రం విదేశీ పక్షుల పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. అదేవిధంగా పులికాట్ పక్షుల కేంద్రంలో ఎన్నో రకాలైన విదేశీ, స్వదేశీ పక్షులకు ఆహార భాండాగారంగా, నివాసయోగ్యానికి అనువైన ప్రాంతంగా పులికాట్ సరస్సులో ఎన్నో వేల రకాల పక్షుల నివాసంగా ఉందని వివరించారు. జంతు జాతులు, పలు రకాల అడవుల వలన ఎలాంటి ఉపయోగాలను పొందుతున్నామో వివరించారు. ఈ కార్యక్రమంలో నేచర్ గైడ్ హుస్సేన్ మాట్లాడుతూ నేలపట్టు పక్షుల కేంద్రానికి పక్షుల రాక ఆసన్నమైందని తెలిపారు పక్షుల కేంద్రం 1200 వందల ఎకరాల విస్తీర్ణంలో 600 చదరపు కిలోమీటర్లు పరిధిలో నేలపట్టు పక్షుల కేంద్రం ఏర్పాటై ఉందని తెలియజేశారు. రాష్ట్రంలో ప్రాముఖ్యత సంతరించుకుంటున్న పక్షుల పర్యాటక కేంద్రాల్లో నేలపట్టు, పులికాట్ సరస్సులు ఎందరో పర్యాటకులకు ఆహ్లాదం, ఆనందాన్నిస్తున్నాయని గుర్తు చేశారు. ప్రకృతి ప్రేమికులుగా అడవులను పరిరక్షించడంతోపాటు, వన్యప్రాణులను కూడా సంరక్షించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ప్రకృతి- వన్యప్రాణుల సంరక్షణ - వాటి ప్రాధాన్యతను గురించి ఎస్ఏ, క్విజ్ కాంపిటీషన్స్ నిర్వహించారు. గెలుపొందిన1)కె. చరణ్ రితేష్ ( ప్రథమ బహుమతి ) 2) సేవిత్( ద్వితీయ)3) సిహెచ్ షణ్ముఖ్ ( తృతీయ) బహుమతులను పొందారు ఆటలు, పాటలు, కోలాటాల నృత్యాలతో ఈ కార్యక్ర్రమం ఆనందంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎఫ్ ఎస్ ఓ బాల య్య, ఎఫ్ బి ఓ రాజేశ్వరి భాయి సింగ్, నేలపట్టు నేచర్ గైడ్ కన్నలి హుస్సేన్, ఏకొల్లు ఉన్నత పాఠశాల టీచర్ లక్ష్మీపతి, విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

# వన్యప్రాణుల సంరక్షణ మన అందరి బాధ్యత

**" ఎఫ్ ఆర్ ఓ సౌజన్య రెడ్డి"**




ఐ ఎన్ బి టైమ్స్: సూళ్లూరుపేట ప్రతినిధి, అక్టోబర్ 8 ప్రకృతిలో జీవరాసులైన వన్య ప్రాణులను సంరక్షణ బాధ్యత మనందరిపై ఉందని వన్యప్రాణి విభాగం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ సౌజన్య రెడ్డి వెల్లడించారు. బుధవారం విదేశీ పక్షుల విడిది కేంద్రమైన నేలపట్టు పక్షుల కేంద్రంలో" వైల్డ్ లైఫ్ వారోత్సవ ముగింపు కార్యక్రమాన్ని" ఏర్పాటు చేశారు. ఏకొల్లు ఉన్నత పాఠశాల విద్యార్థులకు నేచర్ క్యాంప్ నిర్వహించి ప్రకృతిలో వన్యప్రాణులు పాత్ర- వాటి ఉపయోగాలను గురించి విద్యార్థులకు క్విజ్ పోటీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎఫ్ ఆర్ వో మాట్లాడుతూ ప్రకృతి నేస్తాలైన పలురకాల జంతు పక్షి జాతులు గురించి అవగాహన కల్పించారు. మన నేలపట్టు పక్షుల కేంద్రం విదేశీ పక్షుల పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. అదేవిధంగా పులికాట్ పక్షుల కేంద్రంలో ఎన్నో రకాలైన విదేశీ, స్వదేశీ పక్షులకు ఆహార భాండాగారంగా, నివాసయోగ్యానికి అనువైన ప్రాంతంగా పులికాట్ సరస్సులో ఎన్నో వేల రకాల పక్షుల నివాసంగా ఉందని వివరించారు. జంతు జాతులు, పలు రకాల అడవుల వలన ఎలాంటి ఉపయోగాలను పొందుతున్నామో వివరించారు. ఈ కార్యక్రమంలో నేచర్ గైడ్ హుస్సేన్ మాట్లాడుతూ నేలపట్టు పక్షుల కేంద్రానికి పక్షుల రాక ఆసన్నమైందని తెలిపారు పక్షుల కేంద్రం 1200 వందల ఎకరాల విస్తీర్ణంలో 600 చదరపు కిలోమీటర్లు పరిధిలో నేలపట్టు పక్షుల కేంద్రం ఏర్పాటై ఉందని తెలియజేశారు. రాష్ట్రంలో ప్రాముఖ్యత సంతరించుకుంటున్న పక్షుల పర్యాటక కేంద్రాల్లో నేలపట్టు, పులికాట్ సరస్సులు ఎందరో పర్యాటకులకు ఆహ్లాదం, ఆనందాన్నిస్తున్నాయని గుర్తు చేశారు. ప్రకృతి ప్రేమికులుగా అడవులను పరిరక్షించడంతోపాటు, వన్యప్రాణులను కూడా సంరక్షించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ప్రకృతి- వన్యప్రాణుల సంరక్షణ - వాటి ప్రాధాన్యతను గురించి ఎస్ఏ, క్విజ్ కాంపిటీషన్స్ నిర్వహించారు. గెలుపొందిన1)కె. చరణ్ రితేష్ ( ప్రథమ బహుమతి ) 2) సేవిత్( ద్వితీయ)3) సిహెచ్ షణ్ముఖ్ ( తృతీయ) బహుమతులను పొందారు ఆటలు, పాటలు, కోలాటాల నృత్యాలతో ఈ కార్యక్రమం ఆనందంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎఫ్ ఎస్ ఓ బాలయ్య, ఎఫ్ బి ఓ రాజేశ్వరి భాయి సింగ్, నేలపట్టు నేచర్ గైడ్ కన్నలి హుస్సేన్, ఏకొల్లు ఉన్నత పాఠశాల టీచర్ లక్ష్మీపతి, విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా హ్యామ్ రోడ్ల నిర్మాణం

- **దశలవారీగా పనులు వేగవంతం చేయాలన్న భట్టి**
- **మొదటి దశలో రూ.10,986 కోట్లతో నిర్మాణం: కోమటిరెడ్డి**



హైదరాబాద్,అక్టోబర్9 రాష్ట్రవ్యాప్తంగా హ్యామ్ రోడ్ల నిర్మాణ పనులను దశలవారీగా వేగవంతం చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు సూచించారు. గురువారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సమక్షంలో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. హ్యామ్ రోడ్ల నిర్మాణ పక్రియలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం కల్పించాలన్నారు. రోడ్ల రూపకల్పనలో ట్రాఫిక్ సర్వేలను పరిగణనలోకి తీసుకోవాలని, రోడ్లు ఎక్కువగా ఉపయోగించే ప్రాంతాలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ.. హ్యామ్ ప్రాజెక్ట్ మొదటి దశకు సంబంధించిన టెండర్లను అతి త్వరలో పిలవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రోడ్ల నిర్మాణం పారదర్శకంగా, నాణ్యతతో కూడిన విధంగా జరగాలని ఆయన పేర్కొన్నారు. అధికారులు, శాఖ ఇంజనీర్లు, ప్రాజెక్ట్ కన్సల్టెంట్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా దశల వారీగా హ్యామ్ (హైబ్రిడ్ యాన్యుటీ మోడల్) రోడ్ల నిర్మాణం చేపడతామని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. మొదటి దశలో రూ.10,986 కోట్లతో రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు కోమటిరెడ్డి చెప్పారు. మొదటి దశ రోడ్ల నిర్మాణానికి వచ్చే నెలలో టెండర్లు పిలుస్తామన్నారు. మండల కేంద్రాల నుంచి జిల్లా కేంద్రాలకు రెండు వరుసల హ్యామ్ రోడ్లు.. జిల్లా కేంద్రాల నుంచి రాష్ట్ర రాజధానికి నాలుగు వరుసల రోడ్ల నిర్మాణం చేస్తామని వివరించారు.

## 42శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నాం

హైదరాబాద్,అక్టోబర్9 బీసీల విషయంలో కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధి అందరికీ తెలుసని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ పేర్కొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చాకే స్థానిక ఎన్నికలకు వెళ్తామన్నారు. దేశంలోనే తొలిసారి కులగణన చేసింది తమ ప్రభుత్వమేనని చెప్పారు. బీసీల సంక్షేమం కోసం చేస్తున్న కార్యక్రమాలను వాళ్లు గమనిస్తున్నారని చెప్పారు. బీసీలకు మేలు చేయడాన్ని భారత రాష్ట్ర సమితి, భాజపా నేతలు తట్టుకోలేక పోతున్నారని విమర్శించారు. ఈ వ్యవహారంలో భారత రాష్ట్ర సమితి, భాజపా నేతలు హైకోర్టులో ఇంప్లీడ్ కాలేదన్నారు. ఈ పార్టీల నేతలు చరిత్రహీనులుగా మిగిలిపోతారని వ్యాఖ్యానించారు. ఈ విషయంలో మరోమారు చర్చించి ముందుకు వెళతామని అన్నారు.

# ఎన్నికల నోటిఫికేషన్ వచ్చాక స్టేలు ఇవ్వలేదు

**తాజాగా హైకోర్టు స్టేపై ఎంపి మల్లు రవి**

న్యూఢిల్లీ,అక్టోబర్9 ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాత సుప్రీంకోర్టుగాని, హైకోర్టుగాని స్టే ఇచ్చిన దాఖలాలు లేవని కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి తెలిపారు. గతంలో సుప్రీంకోర్టు మూడు నెలల్లోగా రాష్ట్రపతి, గవర్నర్ బిల్లుకు ఆమోదం తెలపకపోతే.. ఆమోదం పొందినట్టుగా భావించాల్సి ఉంటుందని చెప్పిందని గుర్తుచేశారు. పంచాయతీ ఎన్నికలకు నోటిఫికేషన్లు ఇవ్వడంతో చాలామంది నామినేషన్లు వేశారని పేర్కొన్నారు. ఎన్నికలు పెట్టకపోవడంతో పంచాయతీకి రావాల్సిన నిధులు కేంద్ర ప్రభుత్వం నుంచి రావడం లేదని స్పష్టం చేశారు. చట్టం ప్రకారం బీసీ రిజర్వేషన్లు చేశామని మల్లు రవి తెలిపారు. అసెంబ్లీలో పెట్టామని, అన్ని పార్టీలు కూడా మద్దతు తెలిపాయని పేర్కొన్నారు. బీసీలు 56 శాతం ఉన్నారని రిపోర్ట్ వచ్చిందని వివరించారు. కేంద్ర ప్రభుత్వం 10శాతం వెనుకబడిన వర్గాలకు రిజర్వేషన్ కల్పించిందని చెప్పారు. 50? సీలింగ్ అప్పుడే దాటిందని అన్నారు. హైకోర్టు స్టే ఇవ్వడం ప్రజాస్వామ్య వ్యవస్థను పక్కన పెట్టినట్టు గుర్తించాల్సిందే అని వెల్లడించారు. రిజర్వేషన్లపై జడ్జిమెంట్ రావడం అంటే ప్రజాస్వామ్యం గురించి చాలా లోతుగా అసెంబ్లీలో, పార్లమెంట్లో చర్చ జరగాలని ఆయన సూచించారు.న్యాయ వ్యవస్థను గౌరవిస్తున్నామని ఎంపీ మల్లు రవి స్పష్టం చేశారు. రాజ్యాంగాన్ని రక్షించే వ్యవస్థ న్యాయవ్యవస్థ అని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత శాస్త్రీయంగా తెలంగాణలో కులగణన చేశారని తెలిపారు. బీసీ కులగణన ప్రతి కుటుంబ ఆర్థిక, రాజకీయ, సామాజిక స్థితులు తెలుసుకున్నారని పేర్కొన్నారు. హైకోర్టు తీర్పు దానికి అడ్డుకట్ట వేసినట్లైందని అసహనం వ్యక్తం చేశారు. న్యాయ నిపుణులతో చర్చించి ప్రభుత్వం ఏ విధంగా ముందుకు వెళ్లాలన్న దానిపైన ఆలోచన చేస్తామని ఆయన వివరించారు. రాష్ట్రంలో 42? రిజర్వేషన్లు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎంపీ మల్లు రవి ధీమా వ్యక్తం చేశారు.

# మొక్కజొన్న పంటకు మద్దతు ధర

హైదరాబాద్,అక్టోబర్9: తెలంగాణలో మొక్కజొన్న రైతులకు శుభవార్త. మొక్కజొన్న పంటను మద్ధతు ధరకు సేకరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయం రైతుల్లో ఆనందాన్ని నింపింది. మొక్కజొన్న పంట సేకరణ అంశంపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. రైతుల సమస్యలను వివరించి, మద్దతు ధరకు కొనుగోళ్లను ప్రారంభించాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది కూడా కేంద్రం సహకారం లేకుండానే సుమారు 160 కోట్ల వ్యయంతో మొక్కజొన్న, జొన్న పంటలను మద్ధతు ధరకు సేకరించింది. రైతులను నష్టాల నుండి రక్షించేందుకు ఇదే విధానాన్ని ఈసారి కూడా కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. పెసర, మినుము, సోయా చిక్కుడు, కంది, వేరుశనగ వంటి పంటలను సేకరించడంలో కేంద్ర ప్రభుత్వం 25శాతం సీలింగ్ విధించింది. కానీ, రాష్ట్ర ప్రభుత్వం రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఆ పరిమితిని మించి పంటల సేకరణ కొనసాగిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని మరోసారి కోరింది.. కేవలం మద్దతు ధర ప్రకటించి వదిలేయడం కాకుండా, మొక్కజొన్న, జొన్న పంటల కొనుగోలుకు రాష్ట్రానికి సహకరించాలని విజ్ఞప్తి చేసింది. రైతుల ఆదాయాన్ని రక్షించడానికి, పంటలకు న్యాయమైన ధరలు లభించేలా చర్యలు తీసుకోవడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తుమ్మల తెలిపారు.

# శ్రీలంక నేవీ అదుపులో 30మంది తమిళ జాలర్లు

## తమ జలాల్లోకి ప్రవేశించడంతో అదుపులోకి తీసుకున్న నేవీ

అక్టోబర్9అంతర్జాతీయ జల్లాల్లో వేటాడారనే అరోపణలతో శ్రీలంక నేవీ 30 మంది తమిళనాడు మత్స్యకారులను అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు గురువారం తెలిపారు. నాలుగు ట్రాలర్లను స్వాధీనం చేసుక న్నారని అన్నారు. తర్వాత వారిని అధికారికంగా అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు. తమిళనాడు మత్స్యశాఖ సమాచారం ప్రకారం.. బుధవారం ఉదయం రామేశ్వరం జెట్టీ నుండి 339 పడవలకు టోకెన్లు జారీ అయ్యాయి. తంగచిమడం, రామేశ్వరం మరియు ఇతర ప్రాంతాల నుడి మత్స్యకారులు సముద్రంలోకి ప్రవేశించారు. రాత్రి 8.00 గంటల ప్రాంతంలో, పాక్ సరిహద్దు వెంబడి నిఘా విధుల్లో ఉన్న శ్రీలంక నేవీ సిబ్బంది మత్స్యకారులను అదుపులోకి తీసుకుని, వారి పడవలను, వారు పట్టిన చేపలను స్వాధీనం చేసుకున్నారు. వారందరినీ శ్రీలంక నావల్ పోర్ట్‌కు తీసుకువెళ్లి, తర్వాత అరెస్ట్ చేశారు.ఈ అరెస్టులను మత్స్యకారుల నేత జేసు రాజా ఖండించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే శ్రీలంక ప్రభుత్వంతో మాట్లాడి వారి విడుదలను నిర్ధారించాలని డిమాండ్ చేశారు. ఇది మత్స్యకారుల మనుగడ, జీవనోపాధికి సంబంధించిన ప్రశ్న అని, మౌన ప్రేక్షకుల్లా వ్యవహరించడం సరికాదని కేంద్రాన్ని నిలదీశారు. శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని, ఓడలతో సహా వారిని వెనక్కి తీసుకురావాలని మరో మత్స్యకార నేత అన్నారు.

# 20న తిరుమలలో దీపావళి ఆస్థానం

## ఆర్జిత సేవలను రద్దు చేసిన టిటిడి




తిరుమల,అక్టోబర్9 తిరుమల శ్రీవారి ఆలయంలో దీపావళి పండుగ సందర్భంగా అక్టోబరు 20 తేదీన దీపావళి ఆస్థానాన్ని టీటీడీ శాస్త్రోక్తంగా నిర్వహించనుంది. దీపావళి ఆస్థానం కారణంగా అక్టోబరు 20న కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం సేవలను టీటీడీ రద్దు చేసింది. తోమాల, అర్చన సేవలను ఏకాంతంగా నిర్వహిస్తారు.దీపావళి నాడు ఉదయం 7 నుండి ఉదయం 9 గంటల వరకు బంగారు వాకిలి ముందు గల ఘంటా మండపంలో దీపావళి ఆస్థానం జరుగుతుంది. ఆస్థానంలో భాగంగా శ్రీమలయప్పస్వామి దేవేరులతో కలిసి ఘంటా మండపంలో ఏర్పాటుచేసిన సర్వభూపాల వాహనంలో గరుడాళ్వార్‌కు అభిముఖంగా వేంచేపు చేస్తారు. సేనాధిపతి అయిన శ్రీ విష్వక్సేనులవారిని కూడా స్వామివారి ఎడమ పక్కన మరొక పీఠంపై దక్షిణ అభిముఖంగా వేంచేపు చేస్తారు. ఆ తరువాత స్వామివారికి ప్రత్యేక పూజ, హారతి, ప్రసాద నివేదనలను అర్చకులు ఆగమోక్తంగా నిర్వహిస్తారు. దీంతో దీపావళి ఆస్థానం పూర్తవుతుంది. కాగా సాయంత్రం 5 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారు సహస్ర దీపాలంకరణ సేవలో పాల్గొని, ఆలయ నాలుగు మాడ వీధులలో విహరించి భక్తులను కటాక్షించనున్నారు.

# ఆంక్షలు బేఖాతర్

- జగన్ కాన్వాయ్‌లో భారీగా జనం రాక
- అడుగడుగునా జనంతో మమేకం
- స్టీల్ ప్లాంట్ కార్మికులకు భరోసా

అనకాపల్లి,అక్టోబర్9: మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అనకాపల్లి జిల్లా పర్యటన నేపథ్యంలో జాతీయ రహదారిపై జనం గుమిగూడొద్దని పోలీసులు ఆంక్షలు విధించినా అందుకు విరుద్ధంగా వైకాపా శ్రేణులు భారీగా చేరారు. అయితే, రోడ్డు మార్గంలో వెళ్తున్న జగన్‌ను కలిసేందుకు ప్రజలు, వైకాపా కార్యకర్తలు రోడ్లపైకి చేరుకున్నారు. పోలీసులు విధించిన ఆంక్షలను జగన్ లెక్కచేయకుండా మార్గమధ్యంలో అక్కడక్కడా ఆగుతూ ప్రజల నుంచి వినతులు తీసుకున్నారు. దీంతో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచిపోయి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పలు చోట్ల అంబులెన్సులు సైతం వెళ్లలేని పరిస్థితులు నెలకొన్నాయి. విశాఖపట్నంలో జగన్ రోడ్ షో జనసందోహం మద్ద కొనసాగింది. తాడేపల్లిలోని తన నివాసం నుంచి విశాఖపట్నం ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్న ఆయన విశాఖ ఎయిర్ పోర్ట్ నుంచి నర్సీపట్నం రోడ్డు మార్గాన బయల్దేరారు.. పోలీసులు షరతుల మధ్య జగన్ టూర్ పై ఉత్కంఠ కొనసాగగా, పోలీసులు నిర్దేశించిన పెందుర్తి., అనకాపల్లి మీదుగా మెడికల్ కాలేజ్ దగ్గరకు చేరుకున్నారు. కాకాని నగర్ దగ్గర వైఎస్ జగన్‌ను వైజాగ్ స్టీల్ ఎ÷–లాంట్ కార్మికులు కలిశారు.. ఈ సందర్భంగా తమ సమస్యలపై జగన్‌కు వినతి పత్రం అందజేశారు. స్టీల్ ప్లాంట్ కార్మికులకు వైఎస్సార్‌సీపీ అండగా ఉంటుందని జగన్ భరోసా ఇచ్చారు.. 10 నిముషాలకు పైగా కార్మిక సంఘాల నాయకులతో మాట్లాడారు. ఆ తర్వాత రోడ్ షోలో జగన్ ను కలిశారు న్యాయవాదులు.. తమ సమస్యలపై వినతి పత్రం అందజేశారు.. అండగా ఉంటానని లాయర్లకు హామీ ఇచ్చారు..

మరోవైపు, వైఎస్ జగన్‌ను కలిసేందుకు బల్క్ డ్రగ్ పార్క్ బాధితులు.. నక్కపల్లి మండలానికి చెందిన 16 గ్రామాల మత్స్యకారులు రాగా... వైఎస్ జగన్ రోడ్డు షోకు పెద్ద ఎత్తున తరలివచ్చారు వైసీపీ శ్రేణులు.. ఓవైపు పోలీసులు ఆంక్షలు ఉన్నా.. వాటిని లెక్కచేయకుండా పెద్ద సంఖ్యలో వచ్చి జగన్‌కు స్వాగతం పలికారు.. ఇక, వారికి అభివాదం చేస్తూరోడ్‌లో ముందుకు సాగారు.

# గవర్నర్ సంతకం చేయకుంటే చట్టం అయినట్లే

- 57.6 శాతం ఉన్న జనాభాకు 42 శాతం రిజర్వేషన్లు
- తమిళనాడు ఘటనలను ఉదాహరించిన ఎజి



హైదరాబాద్,అక్టోబర్9 గవర్నర్ బిల్లును పాస్ చేయకుంటే చట్టంగా మారినట్టేనని అడ్వకేట్ జనర్ సుదర్శన్ రెడ్డి ధర్మాసనం ముందు వాదించారు. ఇందుకు తమిళనాడు ఉదాహరణను ఆయన చూపారు. బీసీ కుల గణనపై అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం చేసిందని.. స్వాతంత్ర్యం తర్వాత సమగ్ర కులగణన సర్వే తెలంగాణలోనే జరిగిందని చెప్పారు. ఈ సర్వేపై ఎవరూ అభ్యంతరం వ్యక్తం చేయలేదని.. బీసీ జనభా 57.6 శాతం ఉన్నారంటే ఎవరూ కాదనడం లేదని.. 57.6 శాతం జనాభా ఉన్నా 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఏజీ చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని అసెంబ్లీ ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకుందని, రాజకీయ వెనుకబా టుతనం ఉందని అసెంబ్లీ గుర్తించి తీర్మానం చేసిందని.. గ్రామీణ, పట్టణ సంస్థల్లో బీసీలకు 42 శాతం ఇవ్వాలని అసెంబ్లీ నిర్ణయం తీసుకు ందన్నారు. గడువులోగా గవర్నర్ ఆమోదించకపోతే చట్టంగా భావించాల్సి ఉంటుందని.. తమిళనాడు ప్రభుత్వం, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం నోటిపై చేయాల్సిన అవసరం లేదని కోర్టుకు తెలిపారు. అసెంబ్లీ చేసిన చట్టానికి సూత్రప్రాయ ఆమోదం ఉందని.. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం చట్టానికి సూత్రప్రాయ ఆమోదం ఉందన్నారు. ఇది రాష్ట్ర ప్రజల కోరిక అని.. దాన్ని అసెంబ్లీ ఆమోదిం చిందన్నారు. శాస్త్రీయ పద్ధతిలో కులగణన సర్వే జరిగిందని.. సర్వేలో అన్ని కులాల లెక్కలు తేలాయన్నారు. బీసీ సబ్ కేటగిరిల వారీగా వివరాలు సర్వేలో తేలాయన్నారు. సర్వేలో అగ్రవర్ణాల లెక్కలు బయటకు వచ్చాయన్నారు. బీసీల్లో రాజకీయ వెనుకబాటుతనం ఉందని గుర్తించే.. అసెంబ్లీ తీర్మానం చేసిందన్నారు. అసెంబ్లీ చేసిన చట్టానికి సూత్రప్రాయ ఆమోదం ఉంది. ఇది రాష్ట్ర ప్రజల కోరిక. దాన్ని అసెంబ్లీ ఆమోదించింది.

శాస్త్రీయ పద్ధతిలో కులగణన సర్వే జరిగింది. సర్వేలో అన్ని కులాల లెక్కలు తెలిశాయి. బీసీల్లోని సబ్ కేటగిరీల వారీగా వివరాలు సర్వేలో తేలాయి. అగ్రవర్ణాల లెక్కలు కూడా బయటకు వచ్చాయి. స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ వెలువడింది. కొందరు ఇది నోటిఫికేషన్ కాదంటున్నారు. అది తప్పని ఏజీ పేర్కొన్నారు. నోటిఫికేషన్ ప్రతులను ధర్మాసనం ముందుంచారు. నోటిఫికేషన్ వచ్చిన తర్వాత న్యాయస్థానాల జోక్యం ఉండబోదని వాదించారు. ఈ అంశాన్ని సుప్రీం కోర్టు కూడా స్పష్టం చేసినట్లు న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు.మరో న్యాయవాది రవివర్మ తన వాదనలు వినిపిస్తూ... రాజ్యాంగంలో రిజర్వేషన్లపై ఎక్కడా 50శాతం సీలింగ్ లేదన్నారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీలు కలిపి 85 శాతం జనాభా ఉన్నారని, 85 శాతం జనాభాకు 42 శాతంతో కలిపి 67 శాతమే రిజర్వేషన్లు ఇస్తున్నామని వివరించారు. 15 శాతం జనాభాకు 33 శాతం ఓపెన్‌గానే ఉందన్నారు.

వాదనలు విన్న ధర్మాసనం ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 9పై స్టే విధిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

# బాణసంచా పేలుడుపై దర్యాప్తునకు ప్రభుత్వం ఆదేశాలు

అమరావతి,అక్టోబర్9 బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రాయవరంలో బాణసంచా పేలుడుపై దర్యాప్తునకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. సమగ్ర దర్యాప్తునకు ఉన్నతస్థాయి కమిటీ నియమిస్తూ సర్కార్ ఆదేశాలిచ్చింది. ఈ మేరకు గురువారం నాడు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. మునిసిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ నేతృత్వంలో దర్యాప్తు కమిటీని నియమించింది. దర్యాప్తు కమిటీ సభ్యుడుగా ఐ.జి. ఆకే రవికృష్ణను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. రాయవరంలోని బాణ సంచా తయారీ కేంద్రంలో పేలుడికి కారణాలను అన్వేషించాలని ఆదేశాల్లో వెల్లడించింది. దుర్ఘటనకు బాధ్యులు ఎవరో తేల్చాలని తెలిపింది. ఈ తరహా ఘటనలు జరగకుండా నివారణ చర్యలు సిఫార్సు చేయాలని ఆదేశించింది. వారంలోగా అధ్యయన నివేదికను ప్రభుత్వానికి సమర్పించాలని ఆదేశాల్లో పేర్కొంది. విచారణ కమిటీకి సహకరించాలని కోనసీమ జిల్లా కలెక్టర్, ఎస్పీకి ప్రభుత్వం ఆదేశించింది.

# తప్పులను కప్పిపచ్చుకునే యత్నం

## సిఎం రేవంత్‌పై అర్వింద్ ఫైర్



హైదరాబాద్,అక్టోబర్9 సిఎం రేవంత్ రెడ్డి బీసీ రాజకీయాలను ఉపయోగించి దద్దమ్మ పాలనను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారని బీజేపీ ఎంపీ అరవింద్ ధర్మపురి ఆరోపించారు. ఆయన మాట్లాడుతూ, ఎన్నికల ముందు ఒక విధంగా మాటలు చెప్పి, తర్వాత మరో విధంగా ప్రవర్తించడం రేవంత్ రెడ్డికి కొత్త విషయమేమీ కాదు అని పేర్కొన్నారు. కాంగ్రెస్ తెలంగాణ రాజకీయాలపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. బిసి రిజర్వేషన్ల విషయంలో ఎందుకు సక్రమంగా వ్యవహరించలేదని అరవింద్ ప్రశ్నించారు, కాళేశ్వరం ప్రాజెక్టులో కేసీఆర్‌ను లోపల ఎందుకు ఉంచలేదు, కేటీఆర్‌ను లోపల ఎందుకు ఉంచలేదు, కవిత రాజీనామాను ఎందుకు ఆమోదించక పోతున్నారని ప్రశ్నించారు. హరీష్ పాల వ్యాపారం, సంతోష్ టానిక్ సంబంధిత అంశాలను, అలాగే కల్వకుంట్ల కుటుంబంతో చేసిన ఒప్పందం బయటకు రాకుండా చేయడానికి రేవంత్ బీసీలను రాజకీయ వ్యూహంగా వాడుతున్నారని ఆయన ఆరోపించారు. మీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఏమీ చేయలేదు. తమిళనాడులో తెచ్చుకున్నప్పుడు కూడా రేవంత్ కు తెలియలేదు. ఇప్పుడు బీసీలను రాజకీయ ప్రయోజనాల కోసం మాత్రమే ఆడుతున్నారని ఆయన పేర్కొన్నారు.

# సిజెఐ గవాయ్‌పై దాడి యత్నం కేసు

- రాకేశ్ సభ్యత్వాన్ని రద్దు చేసిన బార్ అసోసియేషన్
- సుప్రీంలో ఎంట్రీని నిషిస్తూ ప్రకటన విడుదల



న్యూఢిల్లీ,అక్టోబర్9 సుప్రీం చీఫ్ జస్టిస్ గవాయ్‌పై దాడికి పాల్పడిన న్యాయవాది రాకేశ్ కిశోర్‌పై సుప్రీంకోర్ట్ బార్ అసోసియేషన్ చర్యలు ప్రారంభించింది. రాకేశ్ సభ్యత్వాన్ని రద్దు చేసింది. దీంతోపాటు న్యాయస్థానం ప్రాంగణంలోకి కూడా ప్రవేశించకుండా ఆయన ఎంట్రీ కార్డును రద్దు చేసింది. తాజా ఉత్తర్వులు తక్షణమే అమల్లోకి వస్తాయని గురువారం విడుదల చేసిన ఓ ప్రకటనలో వెల్లడించింది. సుప్రీంకోర్టులో భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ పై ఓ న్యాయవాది దాడి చేసిన ఘటన తీవ్ర కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఇలాంటి అస్థిరమైన ప్రవర్తన కోర్టు అధికారికి పూర్తిగా తగదని, వృత్తిపరమైన నీతిని తీవ్రంగా ఉల్లంఘించడమేనని పేర్కొంది. సుప్రీంకోర్టు గౌరవాన్ని కూడా కాలరాయడమేనని తెలిపింది. న్యాయవాది రాకేశ్ కిశోర్ చేసిన దాడి స్వతంత్ర న్యాయవ్యవస్థపై.. పవిత్రమైన కోర్టు గది కార్యకలాపాలపై జరిగిన ప్రత్యక్ష దాడిగా అభివర్ణించింది. కాగా.. ఘటన నేపథ్యంలో బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఇప్పటికే రాకేశ్ కిశోర్ లాయర్ లైసెన్స్‌ను తాత్కాలికంగా సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇటీవల ఓ కేసు విచారణ సమయంలో సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్‌పై లాయర్ కిశోర్ తన కాలి బూటుతో దాడికి యత్నించారు. భద్రతా సిబ్బంది అప్రమత్తమై దాన్ని అడ్డుకొని ఆయన్ను బయటకు తరలించారు. ఈ క్రమంలో ఆయన 'సనాతన ధర్మాన్ని అవమానిస్తే సహించేది లేదు' అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సీజేఐ స్పందిస్తూ.. ఇలాంటి బెదిరింపులు తనను ప్రభావితం చేయలేవన్నారు. ఈ ఘటనను ప్రధాని మోదీతో సహా పలు రాజకీయ పార్టీల అగ్రనేతలు, న్యాయవాదుల సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు.

సంపాదకీయం

# సంక్షామ హాస్టళ్ల తీరు మారేదెప్పుడు?

సంక్షేమ హాస్టళ్లు ప్రాణాలు తీస్తున్నాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పదుల సంఖ్యలో పిల్లలు ఇటీవలి కాలంలో మృత్యు ఒడికి చేరారు. ఇందుకు రకరకాల కారణాలు ఉన్నాయి. అయితే అన్ని కారణాలు ఒకే విధంగా ఉన్నాయి. ఇందులో సర్కార్ వారి నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. విద్యారంగం, సంక్షేమ హాస్టళ్ల విషయంలో ఇరు తెలుగు రాష్ట్రాల్లో నిర్లక్ష్యం తాండవిస్తోంది. ఓట్ల పథకాలపై ఉన్న శ్రద్ధ హాస్టళ్లపై లేదు. పాఠశాలల అభివృద్ధిపై లేదు. వైద్యరంగం అభివృద్ధిపై లేదు. సర్కార్ వారి మాటలు నమ్మి పిల్లలను హాస్టళ్లకు పంపిన తల్లిడదండ్రులు క్షోభకు గురవుతున్నారు. సాంఘిక, ఆర్థిక అసమానతల కారణంగా చదువులు అర్ధాంతరంగా ఆగిపోకూడదన్న సంకల్పంతో గురుకులాలు, వసతి గృహాలు ఏర్పాటయ్యాయి. ఆరోగ్యకరమైన, గౌరవ ప్రదమైన, స్వేచ్ఛాయుత పరిస్థితుల్లో ఎదిగే అవకాశాలను, సౌకర్యాలను పిల్లలకు అందిస్తూ ఉన్నత విద్యావంతులను చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే. అణగారిన వర్గాల విద్య, ఆర్థిక ప్రయోజనాల పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ సామాజిక అన్యాయం, దోపిడీల నుంచి వారిని రక్షించాల్సి ఉంది. అయితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్పొరేటీకరణ విధానాలతో విద్య అంగడి సరుకుగా మారిపోయింది. రాజ్యాంగం నిర్దేశించిన కర్తవ్యాల అమలు ఊసేలేదు. సరళీకరణ విధానాలతో కుటుంబాలు గడవడమే కష్టమవుతున్న పరిస్థితుల్లో పేద, అణగారిన వర్గాలకు చెందిన లక్షల మందికిపైగా పిల్లలకు ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లే ఆధారమవుతున్నాయి. వీటికి సకాలంలో నిధులు మంజూరు చేయకపోవడం, డైట్ ఛార్జీలు చెల్లించకపోవడం ఆనవాయితీగా మారిపోయింది. మెనూ అమలు ఊసేలేదు. పౌష్టికాహారం అందకపోవడం, తాగునీటి కాలుష్యం, అపరిశుభ్రత తదితర కారణాల వల్ల తరచూ అతిసార, విషజ్వరాలు, మలేరియా, టైఫాయిడ్ తదితర వ్యాధులకు గురవడం సర్వసాధారణమైపోయింది. విద్యార్థినులపై లైంగిక వేధింపుల ఘటనలు సైతం వెలుగుచూస్తున్నాయి. తెలంగాణలో ఘనత వహించిన కెసిఆర్ పాలనలో హాస్టళ్లు ఘనంగా వెలిగాయని, ఇప్పుడు హాస్టళ్లలో మరణ మృదంగం మోగుతోందని ఇటీవలి కాలంలో కెటిఆర్ బృందం ఘోషించింది. మరి పదేళ్లలో హాస్టళ్లు బాగుంటే..బాగుచేసి ఉంటే ఇప్పుడే ఎందుకు ఈ అధ్వాన్న పరిస్థితి వచ్చిందో నాటి బిఆర్ఎస్ పాలకులు చెప్పలేకపోయారు. పదేళ్ల అధికారం మత్తులో అంతా బాగుందని ప్రచారం చేసుకున్నారు. బంగారు పళ్లెంలో పిల్లలు భోంచేస్తున్నారని బిల్డప్ ఇచ్చారు. ఇక ఇప్పుడ రేవంత సర్కార్ కూడా అంతకు మించి అన్నట్లుగా వ్యవహరిస్తోంది. రకరకాల స్కూళ్ల పేరుతో ఊదరగొడుతోంది. స్కూళ్లనే అభివృద్ధి చేసి,పిల్లలను తల్లిదండ్రులకు చేరువ చేసి,హాస్టళ్లను తగ్గించాలన్న ప్రణాళిక ఉన్నట్లు చెప్పారు. కానీ అలా జరగలేదు. స్కూళ్లలోనే హాస్టల్ వసతులు కల్పించి, పిల్లలను తల్లిదండ్రులకు చేరువ చేస్తామన్న ఆలోచన బాగానే ఉన్నా అదీ కార్యరూపం దాల్చలేదు. కస్మోటిక్ ఛార్జీలు పెంచామని చెప్పారు. కానీ ఏ హాస్టల్‌లో ఏ మేరకు సౌకర్యాలు ఉన్నాయో గుర్తించడం లేదు. అందరి సంక్షేమమే తమ లక్ష్యమంటూ ఊదరగొడుతున్న ప్రభుత్వాలు అధికారం అనుభవించడం కోసం నానా కబుర్లు చెప్పి కాలం గడిపేస్తున్నారు. చంద్రబాబు సమీక్షించని రంగం లేదు. అలాగే అడుగు ముందుకు పడిన దాఖలాలు కూడా లేవు. దీంతో హాస్టళ్లు, గురుకులాల్లో చదువుకుంటున్న చిన్నారుల ఆలనా పాలనా పట్టించుకునే వారే లేకుండా పోయారుజ ఏళ్ల తరబడి కలుషిత నీరు తాగుతున్నా, మెనూ ప్రకారం ఆహారం అందకపోయినా, హైకోర్టు చీవాట్లు పెట్టినా పరిస్థితుల్లో మార్పేమీ రావడం లేదు. గిరిజన ప్రాంతాల్లో పరిస్థితి మరీ దారుణంగా ఉంది. ఇటీవల ఓ గిరిజన హాస్టల్‌లో ఇద్దరు చిన్నారులు మృత్యువాత పడ్డారు. మంత్రులు వెళ్లి పరామర్శించారు. హాస్టళ్లను తనిఖీ చేశారు. కానీ మార్పు లేదు. పార్వతీపురం జిల్లా కురుపాం గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో కలుషిత నీరు తాగడం వల్లే 9, 10 తరగతులు చదువుతున్న ఇద్దరు విద్యార్థినులు ప్రాణాలు కోల్పోయారు. 5వ తరగతి నుంచి ఇంటర్ వరకూ చదువుతున్న 611 మంది బాలికల్లో 140 మంది పచ్చకామెర్లకు గురై జిల్లా కేంద్ర, విశాఖ కెజిహెచ్‌లలో చికిత్స పొందుతున్నారు.విద్యార్థులకు తగినన్ని మరుగుదొడ్లు, బాత్రూమ్‌లు లేకపోతే ఎలా? అవసాన దశలో ఉన్న హాస్టల్ భవనాలు కూలిపోతే విద్యార్థులేం కావాలి? మన ఇంట్లో పిల్లల్ని నేలపై పడుకో బెడతామా? ఏటా ప్రభుత్వం కేటాయించే కోట్ల రూపాయలు ఏమవుతున్నాయి? అన్నదానికి సమాధానం లేదు.పరిస్థితుల్లో ఏమాత్రం మార్పు లేదనడానికి కురుపాం హాస్టల్ దుస్థితే నిదర్శనం. ఆర్ఒ సిస్టమ్ పాడై, పరిశుభ్రమైన తాగునీరు అందుబాట్లో లేకపోవడమే విద్యార్థినుల ప్రాణాంతక పచ్చకామెర్లకు ప్రధాన కారణం. పిల్లలు ఇళ్ల వద్ద చనిపోతే ప్రభుత్వానిది బాధ్యతెలా అవుతుందని, నష్టపరిహారం ఎలా ఇస్తామని పార్వతీపురం జిల్లాకే చెందిన రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి వ్యాఖ్యానించారు. కనీస మౌలిక వసతులు కల్పించడంలో వైఫల్యం వల్లే వారు హాస్టళ్లలో తీవ్ర అనారోగ్యానికి గురయ్యారన్న విషయాన్ని పట్టించుకోక పోవడం సమంజసమా? బాధితులు, గిరిజనులు డిమాండ్ చేసిన విధంగా? మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల చొప్పున నష్టపరిహారం ప్రకటించడంతోపాటు సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. పిల్లలకు, వృద్ధులకు హాస్టళ్లు ఉన్నాయని, పశువులకు కూడా హాస్టళ్లు ఏర్పాటు చేస్తామని ఇటీవల సిఎం చ చంద్రబాబు ప్రకటించారు. పిల్లల హాస్టళ్లను మెరుగుచేయకుండా పశువులకు హాస్టల్ అనడం సమంజస మేనా? ఆర్థిక, సామాజిక అంతరాలకు అతీతంగా నవతరాన్ని తీర్చిదిద్దాలన్న సంకల్పంతో ప్రభుత్వాలు కార్యాచరణలోకి దిగితేనే ఇటువంటి పరిస్థితులను అధిగమించగలం.

# ముంబైలో బ్రిటన్ ప్రధాని స్టార్మర్కు మోడీ స్వాగతం

- ఇరుదేశాల సంబంధాలు
- బలోపేతంపై స్టార్మర్ వ్యాఖ్యలు
- భారత్ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతోందని కితాబు




ముంబై,అక్టోబర్9 రెండు రోజుల పర్యటనలో భాగంగా బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ భారత్‌లో పర్యటిస్తున్నారు. ఈ క్రమంలో గురువారం ముంబయిలో ప్రధాని మోదీ-స్టార్మర్ భేటీ అయ్యారు. ఈ సమావేశం కోసం రాజ్‌భవన్‌కు వచ్చిన యూకే ప్రధానిని మోదీ స్వాగతించారు. దీనికి సంబంధించిన చిత్రాలను విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ ఎక్స్ వేదికగా షేర్ చేశారు. రెండు దేశాల మధ్య బలమైన సంబంధాల కోసం కలసికట్టుగా అని రాసుకొచ్చారు. జులైల ో భారత్ -బ్రిటన్ మధ్య 'స్వేచ్ఛా వాణిజ్యఒప్పందం' (ఎఫ్‌టీఏ) కుదిరిన సంగతి తెలిసిందే. దీంతో ఇరుదేశాల ఉత్పత్తులకు పరస్పర మార్కెట్ ప్రవేశం సులభతరం అవుతుందని అప్పట్లో ఇరుదేశాలు ప్రకటించాయి. ఈ ఒప్పందం నేపథ్యంలోనే 125 మంది ప్రతినిధుల బృందంతో స్టార్మర్ భారత్‌కు వచ్చారు. 2028 నాటికి ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా అవతరించబోతున్న భారత్‌తో బ్రిటన్ ఒప్పందం.. పురోభివృద్ధికి లాంచ్‌పాడ్‌గా నిలుస్తుందని ఆశాభా వం వ్యక్తం చేశారు. ఐరోపా సమాఖ్య(ఈయూ) నుంచి తాము వైదొలిగిన తర్వాత భారత్‌తో కుదిరిన ఒప్పందం కీలకమైందన్నారు. బ్రిటన్ ఎగుమతి చేస్తున్న ఉత్పత్తులపై భారత్ సగటు టారిఫ్ 15శాతం నుంచి 3 శాతానికి తగ్గనుందని యూకే ప్రభుత్వం వెల్లడించిన సంగతి తెలిసిందే. ద్వైపాక్షిక బంధాలను మరింత విస్తృతం చేయడంపై తాజాగా మోదీ-స్టార్మర్ చర్చలు జరుపుతున్నారు.

ముంబయిలోని రాజ్‌భవన్‌లో ఇరు దేశాధినేతలు సమావేశం జరిపారు. అనంతరం సంయుక్త మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్టార్మర్ మాట్లాడుతూ.. భారత ఆర్థిక వ్యవస్థ ఎదుగుదలను ప్రశంసించారు. ఈ ప్రయాణంలో తాము భాగస్వామిగా ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు.భారత్ ఇటీవలే జపాన్‌ను అధిగమించి నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది.



2028 నాటికి మూడో ఆర్థికశక్తిగా ఎదగాలని లక్ష్యంగా పెట్టుకున్న ప్రధాని మోదీ నాయకత్వానికి అభినందనలు. ఇక్కడికొచ్చి ఈ పరిస్థితులు చూస్తుంటే మీరు లక్ష్యాన్ని చేరుకునే దిశగా వేగంగా అడుగులు వేస్తున్నట్లు స్పష్టమవుతోంది. ఈ ప్రయాణంలో మేమూ భాగం కావాలనుకుంటున్నాం. వికసిత్ భారత్ స్ఫూర్తితో 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ అవతరిస్తోందన్న నమ్మకం ఉంది' అని కీర్ స్టార్మర్ ప్రశంసించారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోందన్న అక్కసుతో ఇటీవల భారత్‌పై ట్రంప్ విరుచుకుపడిన సంగతి తెలిసిందే. రష్యా, భారత్..వాటి డెడ్ ఎకానమీలను మరింత దిగజార్చుకునే అవకాశముందని వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలకు భారత్ దీటుగా బదులిచ్చింది. తాజాగా యూకే ప్రధాని కూడా ట్రంప్ వ్యాఖ్యలను పరోక్షంగా ఉద్దేశిస్తూ కౌంటర్ ఇచ్చినట్లు తెలుస్తోంది. భారత్-యూకే మధ్య ఖరారైన వాణిజ్య ఒప్పందం గురించి కూడా కీర్ స్టార్మర్ ప్రస్తావించారు. ఇరు దేశాల సంబంధాల్లో ఆ డీల్ ఓ చారిత్రక మైలురాయి అని అభివర్ణించారు. అంతేగాక, నాణ్యమైన ఉన్నత విద్యకు ఈ రోజుల్లో డిమాండ్ పెరుగుతోందని, అందుకే భారత్‌లో మరిన్ని బ్రిటిష్ యూనివర్సిటీలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. సాంకేతికత, సృజనాత్మకత, కృత్రిమమేధలో భారత్, యూకేల మధ్య పరస్పర సహకారం కొనసాగుతుందని తెలిపారు.



# ఇజ్రాయెల హమాస్ మొదటి దశ శాంతి ఒప్పందం

## ఒప్పందంపై ఇరుపక్షాలు సంతకం చేశాయని ట్రంప్ వెల్లడి- ట్రంప్ చొరవను స్వాగతించిన ప్రధాని మోడీ




న్యూఢిల్లీ,అక్టోబర్9: గాజాలో యుద్ధం ముగించేందుకు ఇజ్రాయెల్, హమాస్ మొదటి దశ శాంతి ఒప్పందానికి అంగీకరించాయని, ఒప్పందంపై ఇరుపక్షాలు సంతకం చేశాయని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెల్లడించారు. దీనిపై తాజాగా ప్రధాని మోదీ స్పందించారు. ట్రంప్ శాంతి ప్రణాళికకు సంబంధించి మొదటి దశ ఒప్పందాన్ని స్వాగతించారు. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు బలమైన నాయకత్వానికి ఇది అద్దంపడుతోందన్నారు. బందీలను విడుదల చేయడం, గాజా ప్రజలకు మెరుగైన మానవతా సాయం అందేలా చూడటం వల్ల శాశ్వత శాంతికి బాటలు పడతాయని ఆశాభావం వ్యక్తంచేశారు. సుదీర్ఘకాలంగా



కొనసాగుతున్న ఇజ్రాయెల్- హమాస్ మధ్య యుద్ధాన్ని ముగించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ (ఆనీనిజీటె ÷ుసబీపూ) 21 సూత్రాల శాంతి ఫార్ములాను సూచించిన సంగతి తెలిసిందే. దానిని భారత్, రష్యా, చైనా సహా పలు దేశాలు ఆహ్వానించాయి. తాజాగా ఆ దిశగా తొలి అడుగుపడిందని అధ్యక్షుడు ట్రంప్ వెల్లడించారు. గాజా మొదటి దశ శాంతి ఒప్పందానికి ఇజ్రాయెల్, హమాస్‌లు అంగీకరించినందుకు గర్వంగా ఉంది. ఈ నిర్ణయంతో హమాస్ చేతిలో బందీగా ఉన్నవారంతా త్వరలోనే విడుదల అవుతారు. ఇజ్రాయెల్ తన బలగాలను వెనక్కి తీసుకుంటుందని ప్రకటించారు. అలాగే సోమవారం బందీలు విడుదల కావొచ్చని చెప్పారు. అలాగే ఈ విషయంపై ఫోన్ కాల్‌లో ట్రంప్ మాట్లాడుతుంటే బందీల కుటుంబాలు ఆసక్తిగా వింటున్నట్లు ఉన్న ఒక వీడియోను వైట్‌హౌస్ పోస్ట్ చేసింది. శాంతి ఒప్పందాన్ని హమాస్ సైతం ధ్రువీకరించింది. గాజాలో యుద్ధానికి ముగింపు పలికేందుకు ఈ ఒప్పందం దోహదం చేస్తుందని పేర్కొంది. ఆక్రమిత ప్రాంతాల నుంచి ఇజ్రాయెల్ దళాల పూర్తి ఉపసంహరణ, మానవత సాయానికి అనుమతి, ఖైదీల మార్పిడి చోటుచేసుకోనుందని వెల్లడించింది. ఈ ఒప్పందం వేళ.. రష్యా స్పందించింది. ట్రంప్ అత్యున్నత ప్రతిపాదనలను చేసినట్లు రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లవ్రోవ్ అభివర్ణించారు. ఒప్పందంలో నిబంధనలకు అందరూ కట్టుబడి ఉండాలని, గాజాలోకి అన్నిరకాల నిత్యావసరాల సరఫరాలను కొనసాగించాలని ఐరాస పేర్కొంది. ఈ పరిణామాల వేళ అమెరికా అధ్యక్షుడు 'పీస్ ప్రెసిడెంట్' అని వైట్‌హౌస్ అభివర్ణించింది. ఆయన చేతిలో ఒక ్ర÷ల్ పట్టుకొని నడిచివస్తోన్న ఫొటోను షేర్ చేసింది. ఇదిలాఉంటే.. తనకు నోబెల్ శాంతి బహుమతిపై ఉన్న ఆశలను ట్రంప్ మరోసారి వ్యక్తంచేశారు. శాంతి బహుమతి విజేతను నార్వేజియన్ నోబెల్ కమిటీ శుక్రవారం ప్రకటించనున్న నేపథ్యంలో దానిగురించి శ్వేతసౌధంలో రిపోర్టర్లతో మాట్లాడారు. నోబెల్ సంగతి తనకు తెలియదని, అయితే ఏడు యుద్ధాలు ఆపానని, ఎనిమిదో యుద్ధాన్ని కూడా ఆపబోతున్నట్లు చెప్పారు.




# అక్టోబర్ 6 నుంచి మార్కెట్లోకి రానున్న ఐపీఓలు ఇవే..

## ఈసారి ఎన్ని వస్తున్నాయంటే

దేశీయ స్టాక్ మార్కెట్‌లో మళ్ళీ కొత్త వారం వచ్చేసింది. ఈ నేపథ్యంలో ఇన్వెస్టర్ల ముందుకు ఐదు పబ్లిక్ ఇష్యూలు రాబోతున్నాయి. ఈ సారి టాటా క్యాపిటల్, ఎలక్ట్రానిక్స్ ఇండియా సహా పలు కంపెనీల బ్రాండ్లు ఉన్నాయి. ఆ విశేషాలేంటో ఇక్కడ చూద్దాం.

అక్టోబర్ 6 నుంచి మార్కెట్లోకి రానున్న ఐపీఓలు ఇవే..ఈసారి ఎన్ని వస్తున్నాయంటే

దేశీయ స్టాక్ మార్కెట్లో మళ్లీ ఐపీఓల వీక్ వచ్చేసింది. అక్టోబర్ 6 నుంచి ప్రారంభమయ్యే వారంలో ఇన్వెస్టర్లు ఐదు కొత్త పబ్లిక్ ఇష్యూలలో ఇన్వెస్ట్ చేసేందుకు ఛాన్సుంది. ఈ వారం ప్రారంభమయ్యే లలో టాటా క్యాపిటల్, ఎలక్ట్రానిక్స్ ఇండియా ఉన్నాయి. వీటి కోసం ఇన్వెస్టర్లు అనేక రోజులుగా వేచి చూస్తున్నారు. దీంతోపాటు సహా ఇప్పటికే మొదలైన నాలుగు పబ్లిక్ ఇష్యూలలో కూడా ఇన్వెస్ట్ చేయవచ్చు. ఆ వివరాలేంటో ఇక్కడ తెలుసుకుందాం.

కొత్త ల ప్రారంభం

టాటా క్యాపిటల్ %ఖూా%: రూ. 15,511.87 కోట్ల విలువైన ఈ




ఇష్యూ అక్టోబర్ 6న ప్రారంభమై, అక్టోబర్ 8న ముగుస్తుంది. దీని బిడ్డింగ్ ధర బ్యాండ్ ఒక్కో షేరుకు రూ.310-326, లాట్ సైజు 46 షేర్లు. అక్టోబర్ 13న %దీూజు, చీూజు%లలో షేర్లు లిస్ట్ అవుతాయి.

ఎలక్ట్రానిక్స్ ఇండియాకంపెనీ రూ.11,607.01 కోట్ల విలువైన పబ్లిక్ ఇష్యూను ప్రారంభిస్తోంది. ఇది అక్టోబర్ 7న ప్రారంభమై, అక్టోబర్ 9న ముగుస్తుంది. ఒక్కో షేరుకు రూ. 1,080- రూ. 1,140 ధరల పరిధిలో పెట్టుబడులు అందుబాటులో ఉన్నాయి. లాట్ సైజు 13 షేర్లు. ఈ కంపెనీ అక్టోబర్ 14న

అనంతం హైవేస్ ట్రస్ట్ ఇన్విట్ %ఖూా%: ఇది అక్టోబర్ 7న ప్రారంభమై, అక్టోబర్ 9న ముగుస్తుంది. రూ.400 కోట్లు సేకరించడమే ఈ కంపెనీ లక్ష్యం. దీని ధరల శ్రేణి ఒక్కో షేరుకు రూ. 98-100. %ఖూా% ముగిసిన తర్వాత అక్టోబర్ 17న %దీూజు, చీూజు%లలో లిస్ట్ అవుతుంది.

మిట్టల్ సెక్షన్స్ %ఖూా%: ఇది అక్టోబర్ 7న ప్రారంభమవుతుంది. ఇష్యూ పరిమాణం రూ. 52.91 కోట్లు. అక్టోబర్ 9 వరకు ఒక్కో షేరుకు రూ.136-143 ధరతో 1,000 షేర్లతో బిడ్లను సమర్పించవచ్చు. అక్టోబర్ 14న ఈ షేర్లు లో లిస్ట్ అవుతాయి.



## మూడో రోజు కూడా దుమ్మురేపిన స్టాక్ మార్కెట్..లాభాల జోరు

భారత స్టాక్ మార్కెట్ సెప్టెంబర్ 18న కూడా లాభాల జోరును కొనసాగించింది. ఇది వరుసగా మూడో రోజు కావడం విశేషం. అమెరికా ఫెడ్ రిజర్వ్ తాజా నిర్ణయం ఈ జోరుకు ప్రధాన కారణమని నిపుణులు చెబుతున్నారు.

భారత స్టాక్ మార్కెట్ వరుసగా మూడో రోజూ (సెప్టెంబర్ 18, 2025న) లాభాలతో దూసుకెళ్లింది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ రేట్లను 25 బేసిస్ పాయింట్లు తగ్గించి 4%-%4.25 శాతం తీసుకొచ్చిన నేపథ్యంలో ఈ ఉత్సాహం కనిపించింది. ఫెడ్ ఛైర్మన్ జెరోమ్ పావెల్ మరో రెండు రేటు కోతల సూచనలు ఇవ్వడం, 2026 వరకు ఈ ధోరణి కొనసాగవచ్చని చెప్పడం మార్కెట్‌కు సానుకూల సంకేతాలను పంపింది

ఇండియా విక్స్

ఉదయం వేళలో సెన్సెక్స్ 260.21 పాయింట్లు, అంటే 0.31 శాతం, ఎగసి 82,953.92 స్థాయికి చేరుకుంది. నిఫ్టీ కూడా 72.90 పాయింట్లు, అంటే 0.29 శాతం, పెరిగి 25,403.15కు చేరింది.



## చెడు కొలెస్ట్రాల్ పెరగకుండా ఉండాలంటే ఈ 2 పండ్లు తింటే చాలు!

జామ పండు ఆరోగ్యానికి చాలా మంచిదని అందరికీ తెలిసిన విషయమే. ముఖ్యంగా, ఈ పండు శరీరంలో చెడు కొలెస్ట్రాల్ ను తగ్గిస్తుంది. అందుకే పోషకాహార నిపుణులు ఈ పండ్లను మితంగా తినాలని సిఫార్సు చేస్తున్నారు. జామ పండులో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది, ఇది రక్తంలో పేరుకుపోయిన అదనపు చెడు కొలెస్ట్రాల్‌ను తొలగించడంలో సహాయపడుతుంది. అంతే కాదు, ఇది మంచి కొలెస్ట్రాల్ ను పెంచుతుంది. ప్రతిరోజూ ఒక జామ పండు తినడం వల్ల శరీరంలో మంచి కొలెస్ట్రాల్ స్థాయి పెరుగుతుంది. ఇది గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. గుండెపోటు ప్రమాదాన్ని తగ్గిస్తుంది.అలాగే, పియర్ పండ్లను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల రక్త నాళాలు మూసుకుపోకుండా నిరోధించవచ్చు, తద్వారా గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించవచ్చు. ఇది ట్రైగ్లిజరైడ్( రక్తంలో కనిపించే కొవ్వు) లను కూడా నియంత్రిస్తుంది. అంటే, ఈ పండును క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల రక్తంలో ట్రైగ్లిజరైడ్‌ల స్థాయి తగ్గుతుంది.

## 'మీ కళ్లను ప్రేమించండి' అనే నినాదంతో ప్రపంచ వ్యాప్తంగా..

సర్వేంద్రియానం నయనం ప్రధానం అన్నారు పెద్దలు. మనిషికి ఉన్న అవయవాల్లో అత్యంత సున్నితమైంది, ప్రధానమైనవి నేత్రాలే. వీటి పట్ల నిర్లక్ష్యంగా ఉంటే జీవితం చీకటి మయమే. ఈ అందమైన ప్రపంచాన్ని చూడాలంటే కళ్లను కాపాడుకోవాల్సిందే.



'మీ కళ్లను ప్రేమించండి' అనే నినాదంతో ప్రపంచ వ్యాప్తంగా..

- కంటిని కాపాడుకుందాం..
- నేడు ప్రపంచ దృష్టి దినోత్సవం

హైదరాబాద్: సర్వేంద్రియానం నయనం ప్రధానం అన్నారు పెద్దలు. మనిషికి ఉన్న అవయవాల్లో అత్యంత సున్నితమైంది, ప్రధానమైనవి నేత్రాలే. వీటి పట్ల నిర్లక్ష్యంగా ఉంటే జీవితం చీకటి మయమే. ఈ అందమైన ప్రపంచాన్ని చూడాలంటే కళ్లను కాపాడుకోవాల్సిందే. ప్రతీ ఏడాది అక్టోరు నెల రెండో గురువారం ప్రపంచ దృష్టిదినోత్సవాన్ని నిర్వహిస్తారు. ఈ సందర్భంగా 'మీ కళ్లను ప్రేమించండి' అనే నినాదంతో ప్రపంచ వ్యాప్తంగా నేత్రాల సంరక్షణపై అవగాహన కార్యక్రమాలను వైద్య ఆరోగ్య శాఖలు నిర్వహిస్తున్నాయి. ప్రస్తుతం తల్లులు పిల్లలకు సెల్‌ఫోన్ చూపిస్తూ అన్నం తినిపిస్తున్నారు. దీనివల్ల కళ్లలోని రెటీనా దెబ్బతినే ప్రమాదం ఉంది. చిన్నారులు ఎక్కువగా సెల్‌ఫోన్‌లు చూడటం, వీడియో గేమ్స్ ఆడటం వల్ల దృష్టిలోపం సమస్యలు వచ్చే అవకాశం ఉందంటున్నారు వైద్యులు. సాఫ్ట్‌వేర్ రంగంలో పనిచేసేవారు, కంప్యూటర్స్, ల్యాప్‌టాప్స్ ఉపయోగించేటప్పుడు కళ్లకు డైరెక్ట్‌గా వెలుతురు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. ఒమేగా - 3 ఫ్యాటీ యాసిడ్లు అధికంగా ఉండే వాల్‌నట్స్, బాదం, పిస్తా, సి-విటమిన్ అధికంగా ఉండే పచ్చటి ఆకుకూరలు తీసుకుంటే కంటికి మంచిదంటున్నారు వైద్యులు.

# ఒంటరిగా ఉన్నప్పుడు గుండెపోటు వస్తే ఏం చేయాలి?

ఆధునిక జీవనశైలిలో చెడు ఆహారపు అలవాట్లు (ఫాస్ట్ ఫుడ్, అధిక చక్కెర), శారీరక శ్రమ లేకపోవడం, ఊబకాయం, అధిక కొలెస్ట్రాల్, ఒత్తిడి వంటివి గుండెపోటుకు ప్రధాన కారణాలుగా మారుతున్నాయి, ముఖ్యంగా యువతలో ఈ ప్రమాదం పెరుగుతోంది. పెళ్లిళ్లలో డ్యాన్స్ చేస్తూ, తింటూ లేదా తాగుతూ ఉన్నట్టుండి కుప్పకూలిపోయి చనిపోతున్నారు. కరోనావైరస్ తర్వాత గుండెపోటు కేసులు బాగా పెరిగాయి. అయితే, మీరు ఇంట్లో ఒంటరిగా ఉన్నప్పుడు గుండెపోటు వస్తే ఏం చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం..


### గుండెపోటు ఎప్పుడు వస్తుంది?

గుండెపోటు అకస్మాత్తుగా వస్తుందని మీరు అనుకోవచ్చు, కానీ నిజం ఏమిటంటే.. మన ధమనులలో కొలెస్ట్రాల్, కొవ్వు పేరుకుపోయి, రక్త ప్రవాహానికి ఆటంకం కలిగించడమే కాకుండా గుండె కండరాలను కూడా దెబ్బతీసే ఫలకాన్ని ఏర్పరుచుకున్నప్పుడు గుండెపోటు వస్తుంది. చాలా మందికి గుండెపోటు ఎక్కువగా ఒంటరిగా ఉన్నప్పుడు సంభవిస్తుందని, అవి మరింత ప్రమాదకరమైనవని, ప్రాణాంతకమైనవిగా మారుస్తాయని వైద్యులు అంటున్నారు.

మీ ప్రాణాలను కాపాడుకోవడానికి మీరు దీని గురించి తెలుసుకోవాలని నిపుణులు అంటున్నారు. ఛాతీలో పదునైన లేదా ఒత్తిడితో కూడిన నొప్పి, చేతులకు (ముఖ్యంగా ఎడమ చేయి), మెడ, దవడ, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, తీవ్రమైన అలసట, వికారం, వాంతులు, అధిక చెమట ఇవన్నీ గుండెపోటులోని కొన్ని లక్షణాలు. మీకు ఈ లక్షణాలు ఉంటే వాటిని తేలికగా తీసుకోకూడదని నిపుణులు సలహా ఇస్తున్నారు. ఇంకా, మహిళల్లో మెడ, చేతులు లేదా వీపులో తీవ్రమైన నొప్పి వంటి లక్షణాలు ఉంటాయి. కొన్నిసార్లు గుండెపోటు అకస్మాత్తుగా రాదు. చాలా మందికి గంటలు, రోజులు లేదా వారాల ముందుగానే హెచ్చరిక సంకేతాలు కనిపిస్తాయి. విశ్రాంతి తీసుకున్న తర్వాత కూడా ఛాతీ నొప్పి లేదా ఒత్తిడి తగ్గకపోతే అది గుండెపోటుకు ముందస్తు సంకేతం కావచ్చు.

### గుండెపోటు వస్తే ఏం చేయాలి?

మీరు ఒంటరిగా ఉన్నప్పుడు గుండెపోటు వస్తే, ముందుగా వెంటనే అత్యవసర సేవలకు



కాల్ చేయాలని నిపుణులు సలహా ఇస్తున్నారు.

వైద్యులకు పరిస్థితిని వివరించి వారి సలహాను పాటించండి.

మీకు గుండెపోటు లక్షణాలు అనిపించిన వెంటనే, ఆస్ప్రిన్ టాబ్లెట్‌ను నమిలి మింగండి. ఇది గుండెపోటు తీవ్రంగా మారకుండా నిరోధించడంలో సహాయపడుతుందని వైద్యులు అంటున్నారు.

గుండెపోటు లక్షణాలు ఉన్నట్లు అనిపిస్తే, వెంటనే మీరు సౌకర్యవంతమైన స్థితిలో కూర్చోండి. అంబులెన్స్ లేదా డాక్టర్ వచ్చే వరకు, వెంటనే స్నేహితుడిని, కుటుంబ సభ్యుడిని లేదా పొరుగువారిని పిలవండి, తద్వారా వారు సహాయం చేయగలరు.

## ఈ వ్యాధులు చాలా డేంజర్..

**లక్షణాలు లేకుండా ప్రాణాలు తీస్తాయి.!**

సాధారణంగా మనం ఏదైనా వ్యాధికి ముందు కొన్ని లక్షణాలు కనిపిస్తాయని అనుకుంటాం. కానీ ఇది మన అపోహ. అవును, కొన్నిసార్లు, ఎటువంటి లక్షణాలు లేకుండానే వ్యాధులు వస్తాయి. అంతే కాదు, అవి ప్రాణాలను తీసేంత తీవ్రంగా ఉంటాయి. వాస్తవానికి, చివరి క్షణం వరకు గుర్తించబడని వ్యాధులు కొన్ని ఉన్నాయి. అంతే కాదు, అవి కొన్ని నిమిషాల్లో ప్రాణాలను తీసేంత తీవ్రంగా ఉంటాయి. ఆరోగ్యంగా ఉన్నట్లు కనిపించిన వ్యక్తి అకస్మాత్తుగా ప్రాణాలు కోల్పోతాడు. శరీరంలోకి ప్రవేశించే తీవ్రమైన వ్యాధులు నిశ్శబ్దంగా క్రమంగా అవయవాలను దెబ్బతీస్తాయి. సకాలంలో స్పందించకపోతే, అవి ప్రాణాంతకంగా మారుతాయి. అందువల్ల, అటువంటి వ్యాధుల గురించి తెలుసుకోవడం, వీటిలైనన్ని జాగ్రత్తలు తీసుకోవడం ముఖ్యం. కాబట్టి, అటువంటి వ్యాధులు ఏవో ఇప్పుడు తెలుసుకుందాం..

### ఫ్యాటీ లివర్ డిసీజ్

కొన్నిసార్లు ఫ్యాటీ లివర్ ఎటువంటి లక్షణాలు కనిపించకుండానే తీవ్రమవుతుంది. అవును. శరీరం అదనపు కొవ్వును విడుదల చేయలేనప్పుడు, అది కాలేయంలో పేరుకుపోతుంది. కొవ్వును ఫిల్టర్ చేసి బయటకు పంపాల్సిన కాలేయం, దాని పనితీరులో మార్పులకు లోనవుతుంది. నిజానికి, ప్రారంభ దశలో, ఇది పెద్దగా ఇబ్బంది కలిగించదు. అలాగే, దాని లక్షణాలు అంత తీవ్రంగా ఉండవు. కాబట్టి ప్రజలు వాటిని తేలికగా తీసుకుంటారు. అందుకే ఇది సైలెంట్‌గా





తీవ్రంగా మారుతుంది. చివరికి, కాలేయాన్ని దెబ్బతిస్తుంది. కానీ సకాలంలో గుర్తించినట్లయితే, దానిని తగ్గించవచ్చు. కాబట్టి కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి, ప్రాసెస్ చేసిన ఆహారాలు తగ్గించి, పండ్లు, కూరగాయలు ఎక్కువగా తీసుకోవాలి. అలాగే, క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి.

# హరిహర వీరమల్లు నష్టాన్ని ఓజీతో బ్యాలెన్స్..

టాలీవుడ్ స్టార్ హీరో పవన్ కల్యాణ్‌లో ఓ నటుడు మాత్రమే కాకుండా, డైరెక్టర్, నిర్మాత కూడా ఉన్నాడని తెలిసిందే. యాక్టింగ్‌తోపాటు సినిమా నిర్మాణం, లాభనష్టాలపై పవన్ కల్యాణ్‌కు సంపూర్ణ అవగాహన ఉంటుంది. సినిమాకు లాభాలు వస్తే సమస్య లేదు.. కానీ నష్టాలు వస్తే మాత్రం నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు ఎంత ఇబ్బంది పడతారో ఓ అంచనా ఉంటుంది. ఈ ఏడాది హరిహరవీరమల్లు, ఓజీ సినిమాలతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు. అయితే హరిహరవీరమల్లు ఊహించని విధంగా ఫెయిల్యూర్‌గా నిలిచింది. కానీ ఓజీ మాత్రం మంచి వసూళ్లు తెచ్చిపెట్టింది. ఎంతలా అంటే హరిహరవీరమల్లుతో కుదేలైన ఓ డిస్ట్రిబ్యూటర్‌కు భారీ ఉపశమనం కల్పించేంతలా. నార్త్ అమెరికాలో ఈ ఏడాది అత్యధిక గ్రాస్ సాధించిన తెలుగుసినిమాగా ఓజీ అరుదైన ఫీట్‌నమోదు చేసి టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలిచింది. అక్కడ రూ.12 కోట్లకు అమ్ముడుపోయిన ఈ చిత్రం నార్త్ అమెరికా బాక్సాఫీస్ వద్ద రూ.20 కోట్లు రాబట్టింది. ఓవర్సీస్ డిస్ట్రిబ్యూటర్లకు మంచి లాభాలు తెచ్చిపెట్టడమే కాదు.. ఈ ఏడాది ఇంటర్నేషనల్ మార్కెట్ సక్సెస్‌ఫుల్ టాక్ తెచ్చుకున్న వన్ ఆఫ్ ది తెలుగు సినిమాల్లో ఒకటిగా ఓజీ నిలిచిందంటే క్రేజ్ ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.

అయితే ట్విస్ట్ ఏంటంటే అదే ఓవర్సీస్ డిస్ట్రిబ్యూటర్ ఇటీవలే హరిహరవీరమల్లు సినిమా రైట్స్ దక్కించుకోగా.. డిజాస్టర్‌గా నిలవడంతో నష్టాలు చవిచూడాల్సి వచ్చింది. తాను పెట్టిన మొత్తంతో పోలిస్తే భారీ ఎత్తున నష్టపోవడంతో సదరు డిస్ట్రిబ్యూటర్‌కు తలకు మించిన భారంలా మారిందట. హరిహరవీరమల్లుతో ఏర్పడిన భారీ నష్టాలు ఇప్పుడు ఓజీ వసూళ్లతో బ్యాలెన్స్ అయ్యాయన్నమాట. మొత్తానికి తన సినిమాను నమ్ముకుని నష్టాల పాలైన డిస్ట్రిబ్యూటర్‌కు మళ్లీ తన సినిమాతోనే లాభాలు తెచ్చిపెట్టి టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తున్నాడు పవన్ కల్యాణ్.



# మోహన్ లాల్ చిత్ర రికార్డులు బ్రేక్

## 300 కోట్లు వసూలు చేసని కొత్తలోక

చిన్న చిత్రంగా విడుదలై రికార్డులు తిరగరాస్తోంది 'కొత్తలోక: చాప్టర్ 1' కేవలం మౌత్ టాక్‌తోనే బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపిస్తోంది. 300 కోట్ల క్లబ్‌లో చేరినట్లు టాక్. విడుదలైన నెల రోజులకే ఓటీటీకి వచ్చేస్తున్న తరుణంలో 'కొత్తలోక' మాత్రం ఇంకా థియేటర్‌లోనే ప్రేక్షకులను అలరిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా ఈ మూవీ రూ.300 కోట్ల క్లబ్‌లో చేరింది. అంతేకాదు, అత్యధిక వసూళ్లు రాబట్టిన తొలి మలయాళీ చిత్రంగానూ రికార్డు సృష్టించింది. కల్యాణి ప్రియదర్శన్ కీలక పాత్రలో డొమినిక్ అరుణ్ ఈ చిత్రాన్ని రూపొందించారు. కేవలం రూ.30 కోట్ల బ్జడెట్‌తో రూపొందిన ఈ మూవీ విడుదలైన 40 రోజుల్లో రూ.300 కోట్లు వసూలుచేసినట్లు ట్రేడ్ వర్గాలు అంచనా వేశాయి. మోహన్‌లాల్ కథానాయకుడిగా పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వంలో ఈ ఏడాది వచ్చిన 'ఎల్2: ఎంపురాన్' ఇప్పటివరకూ మలయాళంలో అత్యధిక వసూళ్లు (రూ.265.5



కోట్లు) రాబట్టిన చిత్రంగా ఉండేది. ఆ రికార్డును 'కొత్తలోక' బద్దలు కొట్టింది. వీటి తర్వాత 'తుడురమ్' రూ.242 కోట్లతో మూడో స్థానంలో ఉంది. డొమినిక్ అరుణ్ కథను నమ్మి నటుడు దుల్కర్ సల్మాన్ పెద్ద సాహసం చేశాడు. 'కొత్తలోక' నటీనటులు, సాంకేతిక వర్గంపై రూ.30 కోట్లు ఖర్చు చేయడం చూస్తే, దుల్కర్ ఆ కథను ఎంతగా నమ్మాడో అర్థమవుతుంది. ఆ నమ్మకాన్ని వమ్ము చేయకుండా చిత్రబృందం కష్టపడింది. ఇప్పటివరకూ కల్యాణి ప్రియదర్శన్ నటించిన సినిమాలకు పూర్తి భిన్నంగా కథ, కథనాలు వైవిధ్యంగా ఉండటంతో కేవలం మౌత్ టాక్‌తోనే దూసుకుపోయింది. ఇప్పుడు ఏకంగా మలయాళ సినీ చరిత్రలోనే అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా నిలిచింది.

# జోడి కడుతున్న బ్లాక్ బస్టర్ కాంబో..

కుబేర, కూలీ సినిమాలతో మళ్లీ ట్రాక్‌లోకి వచ్చిన స్టార్ నటుడు అక్కినేని నాగార్జున తన కెరీర్‌లో 100వ సినిమాను ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ చిత్రం ఇటీవలే పూజ కార్యక్రమాలు కూడా పూర్తి చేసుకుంది. అయితే ఈ ప్రతిష్ఠాత్మక చిత్రంలో అక్కినేని నాగార్జున సరసన సీనియర్ నటి టబు కనిపించబోతుందని వార్తలు ప్రస్తుతం ఫిల్మ్ నగర్‌లో చక్కర్లు కొడుతున్నాయి. దాదాపు 27 ఏండ్ల తర్వాత వీరిద్దరి కలిసి నటించబోతున్నట్లు వార్తలు వస్తుండటంతో అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తెలుగులో వీరిద్దరూ కలిసి ఇంతకుముందు 'నిన్నే పెళ్ళాడతా', 'ఆవిడా మా ఆవిడే' వంటి విజయవంతమైన చిత్రాల్లో జోడీగా నటించారు. అలాగే సిసింద్రి సినిమాలో స్పెషల్ సాంగ్‌లో మెరిశారు. అయితే చాలా ఏండ్లుగా టాలీవుడ్‌కి దూరంగా ఉంటూ వస్తున్న టబు నాగార్జున 100వ చిత్రంలో భాగం కాబోతున్నారనేది ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది.






అయితే ఈ వార్తలకు సంబంధించి చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. మరోవైపు ఈ సినిమాకు ఆకాశం దర్శకుడు రా కార్తిక్ దర్శకత్వం వహించబోతున్నట్లు తెలుస్తుంది.

# బద్రీనాథ్‌తో 40 కోట్లు బొక్క

అల్లు అర్జున్ ఇప్పుడు ఐకాన్ స్టార్ గా ఇండియా రేంజ్ లో దూసుకుపోతున్నాడు. పుష్ప సినిమా తర్వాత ఆయనకు పాన్ ఇండియా మార్కెట్ బాగా పెరిగింది. వందల కోట్ల బిజినెస్ చేస్తోంది ఆయన సినిమా. అయితే ఈ స్థాయిలో బన్నీ సినిమాలు చేస్తుంటే.. ఆయన వల్ల అల్లు అరవింద్ 40 కోట్లు నష్టపోయాడు. బద్రీనాథ్ మూవీ విషయాన్ని అల్లు అరవింద్ స్వయంగా ఓ ఇంటర్వ్యూలో తెలిపాడు. అల్లు అర్జున్ హీరోగా వివి వినాయక్ డైరెక్షన్లో వచ్చిన భారీ బ్జడెట్ మూవీ బద్రీనాథ్. అయితే ఈ సినిమాను ముందు అల్లు అరవింద్ రిజెక్ట్ చేశాడంట. కానీ అల్లు అర్జున్ ఇందులోని యాక్షన్ సీన్స్ కోసం పట్టుబట్టి మరి చేశాడు. ఈ సినిమా రిజల్ట్ ఎందుకో తేడా కొడుతుందని ముందు నుంచి అరవింద్ చెబుతూనే ఉన్నాడంట. సినిమాకు బ్జడెట్ అనుకున్న దానికంటే రెండింతలు ఎక్కువైంది. అప్పుడున్న బన్నీ మార్కెట్ కుమించి బ్జడెట్ అయింది. రిలీజ్ కి ముందు కూడా అరవింద్ కు ఈ సినిమా గురించి తేడాగానే ఉందని అనిపించింది. అనుకున్నట్టు గానే సినిమా డిజాస్టర్ అయింది. బ్జడెట్ భారీగా ఉండడంతో నష్టాలు






ఎక్కువగానే వచ్చాయి. ఆ సినిమాకు ఎంత లేదన్న 40 కోట్ల వరకు నష్టాలు వచ్చాయని అల్లు అరవింద్ స్వయంగా తెలిపాడు. ఆ దెబ్బతోనే చాలా రోజులు పెద్ద సినిమాలు నిర్మించలేదని స్పష్టం చేశాడు. తిరిగి కోలుకోవడానికి కొంచెం టైం పట్టిందని.. కెరీర్ లో ఇలాంటి అనుభవాలు కూడా మంచివే అంటూ తెలిపాడు అరవింద్.

# త్రివిక్రమ్-వెంకీ కాంబో

నువ్వు నాకు నచ్చావ్ సినిమా తర్వాత వెంకటేశ్ , త్రివిక్రమ్ శ్రీనివాస్ క్రేజీ కాంబోలో ఫుల్ లెంగ్త్ సినిమా రాబోతుందని తెలిసిందే. ఇటీవలే గ్రాండ్‌గా లాంచ్ అయిన ఈ మూవీ త్వరలోనె సెట్స్‌పైకి వెళ్లనుంది. అయితే కొన్నాళ్లుగా సినిమాకు మ్యూజిక్ డైరెక్టర్లుగా రాక్ స్టార్ దేవీ శ్రీ ప్రసాద్, ఎస్ థమన్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. కానీ త్రివిక్రమ్ మాత్రం ఈ సారి రెగ్యులర్ మ్యూజిక్ కంపోజర్లు కాకుండా కాస్త రూటు మార్చబోతున్నాడట. ఈ చిత్రం కోసం మ్యూజిక్ లవర్స్‌కు మరింత నయా ఫీల్ అందించేందుకు యానిమల్ కంపోజర్‌ను తెరపైకి తీసుకువచ్చేందుకు ప్లాన్ చేస్తున్నాడని వార్తలు వస్తున్నాయి. తాజా టాక్





ప్రకారం ఈ చిత్రానికి హర్షవర్ధన్ రామేశ్వర్ పేరును పరిగణనలోకి తీసుకుంటున్నాడని ఫిలింనగర్ సర్కిల్ ఇన్‌సైడ్ టాక్. పాన్ ఇండియా మూవీ లవర్స్‌ను ఎంటర్‌టైన్ చేసేలా ఆల్బమ్‌ను ఎ÷-లాన్ చేస్తున్నట్టు తాజా వార్తలు హింట్ ఇచ్చేస్తున్నాయి. మరి వెంకీ కోసం హర్షవర్ధన్ రామేశ్వర్ ఎలాంటి బీజీఎం, మ్యూజిక్ ఆల్బమ్ రెడీ చేశాడనేది చూడాలి. ఈ ప్రాజెక్ట్‌లో రుక్మిణి వసంత్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో మెరువబోతుండగా..మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. త్రివిక్రమ్ మరోవైపు అల్లు అర్జున్‌తో మైథలాజికల్ ఫిల్మ్‌ను ప్రకటించిన విషయం తెలిసిందే. అల్లు అర్జున్ స్టార్ డైరెక్టర్ అట్లీ కాంబోలో వచ్చే సినిమా పూర్తయిన తర్వాత త్రివిక్రమ్ సినిమా సెట్స్‌పైకి వెళ్లనుందట.